RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :03 సంచిక :285 31 డిసెంబర్ 2025 బుధవారం పేజీలు -8 వెల రూ 5-00

## ఇక టోల్ ఫ్రీ ప్రయాణం..



**నల్గొండ, డిసెంబర్ 30:**తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై సంక్రాంతి ప్రయాణాలను సులభతరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకోబోతోంది. పండుగ రోజుల్లో టోల్‌గేట్ల వద్ద వాహనాలు గంటల తరబడి నిలిచిపోకుండా ఉండేందుకు.. ఆ మూడు నాలుగు రోజుల పాటు టోల్ వసూళ్లను పూర్తిగా నిలిపివేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ - మిగతా5లో

రిపోర్టర్లు కావలెను

అక్షర సవాల్

తెలుగులో రాయగల సమర్థత,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
'అక్షర సవాల్'
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు
నియోజకవర్గాల పరిధిలో రిపోర్టర్లు కావాలి.

జిల్లాల వారిగా అనుభవజ్ఞులైన
అడ్వర్టైజింగ్ మేనేజర్లు, ఆఫీసర్లు కావలెను

ఇంకెందుకు ఆలస్యం...
9347332442 నంబర్‌కు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# స్త్రీ నిధి పేరుతో యాప్

**హైదరాబాద్, డిసెంబర్ 30:**తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మరింత వేగంగా, సులభతరంగా సేవలు అందించేందుకు టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకుంటోంది. ప్రజలు తమ మొబైల్ నుంచే అన్నీ సేవలు పొందేలా డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తుంది. ఇటీవల మీ సేవకు వెళ్లాల్సిన అసవరం లేకుండా మీ సేవ యాప్‌ను తీసుకురాగా.. దీని ద్వారానే ప్రజలు ఇన్ కమ్, కులం, రెసిడెన్షియల్ సర్టిఫికేట్ లాంటివి పొందవచ్చు. ఇక రేషన్ కార్డు వివరాలు, డీలర్ వద్ద ఎంత స్టాక్ ఉందనేది తెలుసుకునేందుకు ఇటీవల టీ రేషన్ యాప్ ప్రారంభించింది. అలాగే రైతుల కోసం కొద్దిరోజుల క్రితం యూరియా బుక్ చేసుకునేందుకు యాప్ లాంచ్ చేయగా.. తాజాగా మహిళలకు ఉపయోగపడేలా కొత్త యాప్ తెచ్చింది.మహిళా పొదుపు సంఘాలకు ఆర్థికంగా తొడ్పాటు అందించేందుకు ప్రభుత్వం స్త్రీ నిధి పేరుతో రుణాలు మంజూరు చేస్తోన్న విషయం తెలిసిదే. ఈ రుణాలను సులువుగా పొందేలా మన స్త్రీనిధి పేరుతో యాప్ - మిగతా5లో

# అధికారులు స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి..

### సీఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్, డిసెంబరు 30 :** జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ(మంగళవారం) కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలమెంట్ విభాగం అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో కొత్త జోనల్ కమిషనర్లకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. క్యూర్ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 - మిగతా5లో



## అక్రిడిటేషన్, మీడియా కార్డులకు ఎలాంటి తేడా లేదు...

### ఆందోళన వద్దు, మీతో నేనున్నా...

### డెస్క్ జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ...



**హైదరాబాద్ :-**అక్రిడిటేషన్ కార్డులకు, మీడియా కార్డులకు ఎలాంటి తేడా లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అక్రిడిటేషన్ కార్డుదారులకు వర్తించే ప్రతి ప్రయోజనం మీడియా కార్డు దారులకు కూడా వర్తిస్తుందని ఈ విషయంలో డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలకు గురికావద్దని జీవో 252లో మార్పులు చేసి లిఖితపూర్వకంగా ఇస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీడబ్ల్యు జేఎఫ్, డెస్క్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులతో మంత్రి వివిధ అంశాలపై చర్చించి వారి సందేహాలను తీర్చారు. కొంతమంది అపోహలకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు. మీరు వాటిని నమ్మకండి. ఎలాంటి పక్షపాతం లేదు. మీరెవరూ ఆందోళన చెందొద్దు. మీతో నేనున్నాను. రెండు విభాగాలుగా చూడాలన్న ఆలోచన కాదు. ప్రభుత్వ పరంగా అన్ని సంక్షేమ పథకాలను వర్తింపచేస్తాం. అర్హులైన, నిజమైన జర్నలిస్ట్‌లకు మేలు చేయాలన్న సంకల్పం, సదుద్దేశంతో తీసుకున్న నిర్ణయం. తెలంగాణ రాష్ట్రంలో మినహా దేశంలో ఇంత పెద్దమొత్తంలో అక్రిడిటేషన్ కార్డులు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే రాష్ట్రంలోని అన్ని జర్నలిస్ట్ సంఘాలతో సమావేశం నిర్వహిస్తామని ఆ సమావేశానికి డెస్క్ జర్నలిస్ట్‌లను కూడా ఆహ్వానిస్తామని అందరి అభిప్రాయాలను, సలహాలను సూచనలను తీసుకొని జర్నలిస్ట్‌లకు మరింత ప్రయోజనం చేకూరే విధంగా జీవో 252లో మార్పులు, చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు బి. రాజశేఖర్, గంద్ర నవీన్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, మస్తాన్, నాయకులు నిస్సార్, విజయ, రాజారాం, స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అదుపులోనే శాంతి భద్రతలు....

### వార్షిక నివేదిక విడుదల చేసిన డీజీపీ



**హైదరాబాద్, డిసెంబర్ 30:** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలు కూడా శాంతి భద్రతలు కాపీ ఎలక్షన్స్ అన్ని నిష్పక్షపాతంగా జరిగేలా కాపాడామని డీజీపీ అన్నారు.

**మహిళా పోలీసులు భేష్..**

తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ - మిగతా5లో

# ఎయిర్ పోర్టుకు అంతా రెడీ...

**వరంగల్, డిసెంబర్ 30:**దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ పనులు వేగవంతమయ్యాయి ఏఏఐ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భూములను పరిశీలించారు. ప్రభుత్వం ఇప్పటికే 253 ఎకరాల ప్రైవేటు భూమిని సేకరించి, రూ. 295 కోట్ల పరిహారాన్ని రైతులకు అందజేసింది. దీంతో మొత్తం భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యింది. జనవరి 2026లో ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించే అవకాశం ఉంది. 2027 చివరి నాటికి విమాన సర్వీసులు ప్రారంభించడమే లక్ష్యంగా పనులు సాగుతున్నాయి. అయోధ్య, కొచ్చిన్ విమానాశ్రయాల తరహాలో దీనిని అత్యంత




ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు.తెలంగాణ - మిగతా5లో

## బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ భేటీ..

**హైదరాబాద్, డిసెంబర్ 30:** బీఆర్ఎస్ నేతలతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈరోజు (మంగళవారం) సమావేశమయ్యారు. నందినగర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు , పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ప్రధానంగా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి అసెంబ్లీ వేదికగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టాలన్నదే బీఆర్ఎస్ వ్యూహం.ఇందులో భాగంగానే ఈ అసెంబ్లీ సమావేశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే- మిగతా5లో

# నిధుల వరద.. తర్వాత ఎన్నికలు..

**హైదరాబాద్, డిసెంబర్ 30:**తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కనుంది. ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. అదే ఉత్సాహంతో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలఎన్నికలకు సమరశంఖం పూరించేందుకు సిద్ధమవుతోంది. విద్యార్థుల వార్షిక పరీక్షల సీజన్ ప్రారంభం కాకముందే.. అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నట్లు తెలిసింది. ఇందుకోసం జనవరి మూడో వారం నాటికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు పంపింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ఈ ఏడాది



జనవరిలోనే గడువు ముగియడంతో ప్రస్తుతం ఇవి ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. మరోవైపు.. హైదరాబాద్ , ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ల గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగియనుంది. ఈ నేపథ్యంలో గడువు ముగిసిన, ముగియనున్న అన్ని సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే.. హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సర్కార్.. తాజాగా ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో జీహెచ్ఎంసీతో కలిపి మొత్తం 8 కార్పొరేషన్లు, - మిగతా5లో

## దానం ధైర్యం ఏమిటీ..?

**హైదరాబాద్, డిసెంబర్ 30:**తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. ముఖ్యంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారం ఒక పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది. సాంకేతిక అంశాల సాకుతో కొందరు ఎమ్మెల్యేలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా, దానం నాగేందర్ విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఆయన తీసుకున్న నిర్ణయం, ఇప్పుడు ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అసెంబ్లీ - మిగతా5లో



# సంపాదకీయం

## అంతరిక్ష రంగంలో భారత్ ముందంజ

“విక్రం సారాభాయ్ ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా” అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించి నపుడు శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962లో, భారత అణుశక్తి వ్యవస్థ పితా మహుడయిన హోమీ భాభా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్‌ను ఏర్పరచాడు విక్రం సారాభాయ్. కేరళలో త్రివేండ్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరి తలాన్ని అధ్యయం చేయడం మొదలు పెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తి స్థాయి రాకెట్లను తయారు చేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమే కాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్. ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉప గ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన “ఆర్యభట్ట” పేరు పెటారు. భారత దేశపు మొట్ట మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయ వంతంగా ప్రయోగించారు. ఇన్‌శాట్ – ×చీూ్రు లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ (×అఎఖుఅ చీ్ఞఅశీఖుశ్రీ ాఞవశ్రీశ్రీఱవ ాఎర్వఎ) అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలయిన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారు చేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలయిన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశం లోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్నాటకలోని హస్సన్, భోపాల్ ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంతరిక్ష పరిశోధనల్లో మన దేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించే వారికి... దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళయాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్ లో ప్రతిష్మాత్మక ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి... 1.తుంబా: కేరళలో తిరువనంత పురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రముగా ఉన్న తుంబా నెమ్మదిగా రాకెట్లకు అవసర మయిన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చ గలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారయింది. 2.శ్రీహరి కోట: భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువయిన ప్రదేశ మయిన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రం పేరు “సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం”. దీనినే “షార్” అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశం లోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడనుండి ఎన్నో పి.ఎస్ ఎల్. వివీ జి.ఎస్.ఎల్.వి ఉప గ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి. ఈ రెండిటి వల్ల ప్రతి ఏడాది 6 శాటిలైట్లను ప్రయోగించే వీలు ఉంది. 3.బలేశ్వర్ ఒరిస్సాలో ఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచి ప్యాడు ఆపరేషను, 2008 లో చంద్రయాన్, 2014లో మంగళ్ యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకే రాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం – అప్పటికి ఇది ఇస్రో రికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగం – ఇది ప్రపంచ రికార్డు, 2017 – జిఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయ వంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అంతరిక్ష రంగ సంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగుళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన, అభివృద్ధి సౌకర్యాలు కలిగి ఉంది. ఇస్రో భారత ప్రభుత్వపు అంతరిక్ష శాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధాన మంత్రి, అంతరిక్ష కమిషన్ అధీనంలో ఉంటుంది. ఇస్రో కింది విభాగాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాల లోకి ప్రయివేటు రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించునే సామర్థ్య మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరిత గతిన అభివృద్ధి చెందటమే కాకుండా.. అంతరిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలక పాత్ర పోషించేందుకు వీలవుతుంది.

## అంగరంగ వైభవంగా...

# వైకుంఠ ఏకాదశి...

**పల్లకిలో ఊరేగిన లక్ష్మీనరసింహుడు..**
**ఉత్తర ద్వార ..దర్శనం చేసుకున్న భక్తులు..**
**దొన.. గుట్ట చుట్టు... గిరి ప్రదక్షిణ...**
**భక్తులతో కిటకిటలాడిన దోనగుట్ట..**



















**హన్మకొండ, డిసెంబర్ 30 అక్షర సవాల్ :** శ్రీ సంతోష లక్ష్మీనరసింహస్వామి.. దేవాలయ క్షేత్రం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని.. ఉత్తర ద్వార దర్శనం ను భక్తులు దర్శించుకున్నారు.. దోనె గుట్ట శ్రీ సంతోష లక్ష్మీనృసింహస్వామి స్వయంభువుగా ఉత్తర ముఖంగా గుట్టను చీల్చుకుని వెలసిన... నరసింహుడును భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. మంగళ వారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ దోనెగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రంలోఉత్తర ద్వార దర్శనము ఉదయం 5:30 గంటలకు శోభాయమానంగా జరిగింది. తదనంతరము స్వామివారు పల్లకి సేవలో ఊరేగింపుగా గిరి ప్రదక్షిణ జరిగినది. తులసి అర్చనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. న్యూ శాయంపేటకు చెందిన మహిళలు, మహిళ భక్తులు స్వామివారిని పల్లకే సేవలో ఊరేగిస్తూ.. కోలాటం ఆటపాటలతో సంబురంగా గిరి ప్రదక్షిణలు జరిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు శ్రీ గ్రంధి సూర్యనారాయణ బాల భాస్కర సత్యవతి స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు , కాంగ్రెస్ యువ నాయకులు మామిళ్ల సురేష్ ఇతర ముఖ్య సేవకులు కార్యక్రమానికి వచ్చి ఈ ముక్కోటి ఏకాదశి పండగను అంగరంగ వైభవంగా జరిపించినారు ఈ కార్యక్రమంలో అర్చకులు రమణాచార్యుల వారు, జగన్మోహన్ ధర్మకర్తలు ఆలయ కమిటీ సభ్యులు భారత వెంకన్న, కాసం మల్లికార్జున్ , వలపదాస్ మురళీకృష్ణ, గోపాల సత్యనారాయణ, బొల్లెన యాదగిరి, కనుకుంట్ల కిషన్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పోలీసుల సూచనలు నిబంధనలు పాటించాలి

- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చర్యలు తప్పవు
- మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి



**మంగపేట, డిసెంబరు 30, అక్షర సవాల్:** మండల ప్రజలు పోలీసుల సూచనలు నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారికి కఠిన చర్యలు తప్పవని మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల పోలీస్ యంత్రాంగం పటిష్ఠమైన బందోబస్తును ఏర్పాటుతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహిస్తూ బహిరంగ ప్రదేశాల్లో డిసెంబర్ 31 రాత్రి వేడుకలను జరుపుకున్న వారిపై తగు చర్యలు తీసుకుంటామని అదేవిధంగా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ అర్ధరాత్రి వరకు రోడ్లపై తిరుగుతూ మైనర్ బాలలు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.

## నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**నెక్కొండ, డిసెంబర్ 30 అక్షర సవాల్:** నెక్కొండ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బంజరపల్లి గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ సుమన్ చాంద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం. ప్రకాష్ సందర్శించి పరిశీలించి,అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ,శిబిరంలో మొత్తం 110 మంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించామని,9మందికి సాధారణ జ్వరం,బలహీనత వంటి స్వల్ప సమస్యలు మాత్రమే నమోదు అయ్యాయని తెలిపారు.అలాగే డెంగ్యూ,మలేరియా పరీక్షల్లో ఎలాంటి పాజిటివ్ కేసులు నమోదు కాలేదని చెప్పారు.వైద్య శిబిరంలో అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు,మధుమేహం తదితర పరీక్షలు నిర్వహించి,అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్.ప్రకాష్ గ్రామస్థులకు సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగీ,చికున్ గున్యా వ్యాపించే విధానం,లక్షణాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పుతిన్ నివాసంపై జరిగిన డ్రోన్ల దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం

### రష్యా ఆరోపణలను ఖండించిన ఉక్రెయిన్

**న్యూ ఢిల్లీ డిసెంబర్ 30:**రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై జరిగిన డ్రోన్ల దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధ పరిస్థితుల్లో దాడులు చేయడం సహజమే కానీ.. నేరుగా అధ్యక్షుడి నివాసాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదని అన్నారు. ఇలాంటి చర్యలకు ఇది సరైన సమయం కాదని వ్యాఖ్యానించారు.అమెరికా ఫ్లోరిడాలోని మార్ ఏ లాగో రిసార్ట్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ట్రంప్ భేటీ అయ్యారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి చేసిందనే ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. తన నివాసంపై దాడి జరిగిందని స్వయంగా పుతిన్ ఫోన్ చేసి తనకు చెప్పాడని వెల్లడించారు. ఇది చాలా చెడ్డ విషయమని, ఈ విషయంలో చాలా కోపంగా ఉన్నానని తెలిపారు. అదే సమయంలో దాడిపై అనుమానాలను కూడా వ్యక్తం చేశారు. అసలు అటువంటి దాడే జరగకపోయే అవకాశం కూడా ఉందని.. దీనిపై పూర్తిగా నమ్మకం లేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

**రష్యా ఆరోపణలను ఖండించిన ఉక్రెయిన్**

పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి తెగబడిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోస్ ఆరోపించారు. మాస్కో సమీపంలోని నోవ్గోరోడ్ ప్రాంతంలోని పుతిన్ నివాసాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ నెల 28, 29వ తేదీల్లో ఉక్రెయిన్ 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను ప్రయోగించిందని తెలిపారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ తో స్టాల్స్ ఎంపికపై విచారణ జరపాలి

**హైదరాబాద్:**ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా నిర్వహించే నాంపల్లి ఎగ్జిబిషన్ నుమాయిష్ లో స్టాల్స్ ఎంపిక అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని పలువురు స్టాల్స్ నిర్వాహకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జన సమితి నాయకులతో కలిసి బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాల్స్ నిర్వాహకుడు అక్బర్ అలీ ,గాంధీ దర్శన్ కార్యదర్శి ప్రసాద్ తో కలిసి జన సమితి గ్రేటర్ అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడారు. నుమాయిష్ లో మొత్తం 3 వేలకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేస్తే , అధికారిక లెక్కల్లో మాత్రం 2 వేల స్టాల్స్ మాత్రమే చూపిస్తున్నారని తెలిపారు. మిగిలిన 15 వందల స్టాల్స్ ను ఏ పద్దతిలో కేటాయిస్తున్నారో బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సొసైటీ లెక్కల ప్రకారం మినిమం స్టాల్ కు లక్ష రూపాయల రెంట్ ఉంటుందని , కానీ ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు అదనంగా రెండు నుండు మూడు లక్షల వసూలు చేస్తున్నారని ఆరోపించారు. స్టాల్స్ కేటాయింపు కూడా పారదర్శకంగా జరపడం లేదని... కేవలం కొన్ని స్టాల్స్ కు మాత్రమే బహిరంగ వేలం వేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలిన స్టాల్స్ కు వారిని నచ్చిన వాళ్లకు ఇష్టమైన ధరలకు కేటాయిస్తున్నారని విమర్శించారు. గత ఏడాది సొసైటీ కన్వీనర్ , ప్రస్తుత స్టాల్స్ అలట్మెంట్ అడ్వైజర్ ప్రభ శంకర్ కనుసన్నల్లోనే అవకతవకలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్టాల్స్ కేటాయింపు పై ఒక కమిటీ వేసి , విచారణ జరిపించాలని... అప్పుడే సొసైటీ చేస్తున్న అక్రమాలు బయటపడతాయన్నారు. స్టాల్స్ కేటాయింపులో స్థానికులకు అన్యాయం జరుగుతుందని , గోషామహల్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు స్టాల్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం ఐటి శాఖ మంత్రి , సొసైటీ అధ్యక్షుడు శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లామని , సొసైటీ సభ్యుల అవినీతి త్వరలోనే బయటపడుతుందని నర్సయ్య అన్నారు. గాంధీ దర్శన్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ... ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఉన్న గాంధీ దర్శన్ బిల్డింగ్ ను ఎగ్జిబిషన్ సొసైటీ అక్రమించుకుందని అన్నారు. గాంధీజీకు సంబంధించిన వస్తువులను బయట పడేసి , గాంధీ దర్శన్ బిల్డింగ్ ను కూడా స్టాల్స్ కు కేటాయించి... మహాత్మా గాంధీని అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వేయిస్తంభాల దేవాలయంలో వైకుంఠ ఏకాదశి



**హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 30** : చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా విష్ణు ఆలయంలో సీతారామచంద్ర స్వామివార్లకు అభిషేకాదులు, తులసీదళాలతో అర్చనాధి కార్యక్రమాలు నిర్వర్తించారు. మహానివేదన నీరాజనా మంత్రపుష్పాల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఏడాదికి 24 ఏకాదశలు వస్తాయని, సూర్యుడు ఉత్తరాయానికి మారే ముందువచ్చే పుష్పశుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి అంటారని ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. ధనుర్మాసంలో వచ్చే ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అంటారని, విష్ణు ప్రీతికరమైన ఏకాదశిలలో ఇది అత్యంత ప్రాధాన్యమైనదన్నారు. భక్తిశ్రద్ధలతో లక్ష్మీనారాయణలను, సీతారామచంద్రస్వామివార్లను, వెంకటేశ్వ రస్వామివాళ్లను దర్శించడం వలన మోక్షం కలుగుతుందని పురాణాలు తెలియజేస్తున్నాయని దానికి అనుకూలంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవం నిర్వర్తించడం జరిగిందన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ప్రణవ్, శ్రవణ్, కాశి లింగాచారి, వేద పండితులు గంగు మణికంఠశర్మ అవధాని పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.అనిల్‌కుమార్ భక్తులకు ప్రసాద వితరణ చేశారు. భక్తులు 'శ్రీరామ రామ రామేతి రమేరమే మనోరమే' అంటూ రామనామా జపం చేశారు.

## న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్.. ప్రజలకు గుడ్‌న్యూస్




**హైదరాబాద్**: న్యూ ఇయర్ వేడుకలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ తమ ప్రయాణీకులకు గుడ్‌న్యూస్ చెప్పింది. సాధారణంగా మెట్రో రైళ్లు రాత్రి 11 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. కానీ, కొత్త సంవత్సర వేడుకల్ని దృష్టిలో పెట్టుకుని 31వ తేదీ రాత్రి మెట్రోరైలు వేళలను హెచ్ఎమ్ఆర్ఎల్ పొడిగించింది. బుధవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు మెట్రో రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. ప్రారంభ స్టేషన్‌ల నుంచి రాత్రి ఒంటిగంటకు చివరి మెట్రో రైళ్లు బయలుదేరనున్నాయి. మెట్రో రైలు ప్రయాణీకులు దీన్ని దృష్టిలో పెట్టుకుని తమ జర్నీని ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలి

**విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత**



**జగిత్యాల:** జిల్లా లోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలని, విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత సూచించారు.మంగళవారం కలెక్టరేట్లో మధ్యాహ్న భోజన పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యా,వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని అందుకు విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి అవగాహన కల్పించాలని తెలిపారు.ఎక్కడ సమస్యలు తలెత్తిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సమీక్ష లో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ స్కూలు ను తనిఖీ చేసిన కలెక్టర్



**కర్నూలుజి:**హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, పరీక్షలకు సంసిద్ధత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.

# నిమ్స్ ఉద్యోగుల నిరీక్షణకు తెర



**హైదరాబాద్, డిసెంబర్ 30:**నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఉద్యోగుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. వీరు కోరుతున్న విధంగా ఆర్జిత సెలవుల నగదు మార్పిడి సౌకర్యాన్ని కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నం. 230 జారీ చేసింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక చొరవతో ఈ సమస్య పరిష్కారమైంది. ఎయిమ్స్ పే స్కేల్స్ పొందుతున్న రెగ్యులర్ సిబ్బందికి ఇకపై రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ సెలవులను సరెండర్ చేసి నగదు పొందే వీలుంటుంది.హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆసుపత్రిలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా మిగిలిపోయిన 'ఆర్జిత సెలవుల నగదు మార్పిడి' సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో.. ప్రభుత్వం దీనికి సంబంధించి కీలకమైన ఉత్తర్వులను (జీవో నంబర్ 230) విడుదల చేసింది.నిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎయిమ్స్ తరహాలో శాలరీలు అమలులో ఉన్నాయి. అయితే.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే 'సెలవుల నగదు మార్పిడి' సదుపాయం వీరికి గతంలో వర్తించేది కాదు. దీనివల్ల ఉద్యోగులు తమ విధి నిర్వహణలో భాగంగా వాడుకోకుండా మిగిలిపోయిన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం ఉండేది కాదు. ఈ సమస్యను పరిష్కరించాలని నిమ్స్ ఉద్యోగ సంఘాలు.. ముఖ్యంగా నర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు చాలా కాలంగా పోరాడుతున్నారు. ఇటీవల వారు మంత్రిని కలిసి విన్నవించగా.. ఆయన సానుకూలంగా స్పందించి అధికారులను సమన్వయం చేశారు.ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. తెలంగాణ సెలవు నిబంధనలు-1933 ఇకపై నిమ్స్ ఉద్యోగులకు కూడా వర్తిస్తాయి. దీనివల్ల.. ఉద్యోగులు తమ ఖాతాలో ఉన్న ఆర్జిత సెలవులను ప్రభుత్వానికి అప్పగించి (సరెండర్ చేసి), దానికి సమానమైన నగదును పొందే వీలుంటుంది. ఇది అత్యవసర సమయాల్లో లేదా పదవీ విరమణ సమయంలో వారికి పెద్ద ఆర్థిక ఆసరాగా మారుతుంది. రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నిమ్స్ సిబ్బందికి కూడా ఈ హక్కు లభించడం వల్ల వారిలో వివక్ష తొలగిపోతుంది. పగలు, రాత్రి తేడా లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సేవలు అందించే నర్సులు.. పారామెడికల్, ఇతర సాంకేతిక సిబ్బందిలో ఈ నిర్ణయం నూతనోత్సాహాన్ని నింపుతుంది.ఆరోగ్య శాఖలో పనిచేసే సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల ఆసుపత్రుల పనితీరు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. నిమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో పనిచేసే వారికి ఇలాంటి రాయితీలు ఇవ్వడం వల్ల వారు మరింత నిబద్ధతతో పనిచేస్తారని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు. హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు ఈ జీవోను జారీ చేస్తూ.. నిబంధనల అమలులో పారదర్శకత ఉండాలని సూచించారు.ఈ నిర్ణయం పట్ల నిమ్స్ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తమ దీర్ఘకాలిక సమస్యను అర్థం చేసుకుని.. తక్షణమే జీవో వచ్చేలా కృషి చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహాకు ఉద్యోగ సంఘాలు కృతజ్ఞతలు తెలుపుతున్నాయి. వేలాది మంది కుటుంబాలకు ఈ నిర్ణయం ద్వారా మేలు జరగనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ సానుకూల అడుగు ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి కూడా దారి చూపుతుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

### జాతీయ రహదారులపై పండగ రద్దీ

# అధికారులు అప్రమత్తంగా వుండాలి

**ట్రాఫిక్ ఆగడానికి వీల్లేదు:మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్:**సంక్రాంతి పండుగ సమయంలో నేషనల్ హైవేలపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ - విజయవాడ హైవే పై జనవరి 8 నుండి వాహన రద్దీ ఎక్కువ ఉంటుంది. సంక్రాంతికి వెళ్ళే వారికి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. పోయినసారి ఎదురైనా అనుభవాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవాలి. రోజుకు సుమారు లక్ష వాహనాల ప్రయాణం సాగుతుంది..దీనిపై అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. రేపు నేను తూప్రాన్ పేట్,అబ్దుల్లాపూర్ మెట్ ప్రాంతాల్లో ఫీల్డ్ విజిట్ చేస్తా. మెయిన్ గా ఎల్బీనగర్ నుండి వనస్థలిపురం,పనామా గోడౌన్,హయత్ నగర్,రామోజీ ఫిల్మ్ సిటీ ఈ ప్రాంతాల్లో వేలాది వాహనాలు రద్దీ ఏర్పడుతుంది..ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లో ట్రాఫిక్ ఆగడానికి వీల్లేదు. పండుగ రద్దీ ఉన్న రోజుల్లో లేన్లు మూసే పనులు, భారీ యంత్రాలతో చేసే పనులు చేయొద్దు. అత్యవసరంగా చేయాల్సిన పనులు ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. పండుగ మొదలుకానున్న తేదీకి ముందే రోడ్లపై ఉన్న మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలు పూర్తిగా తొలగించాలి. అన్ని రహదారి లేన్లు వాహనాల రాకపోకలకు పూర్తిగా అందుబాటులో ఉంచాలని అన్నారు.రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోట పగలు, రాత్రి స్పష్టంగా కనిపించే ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్కు అయోమయం కలిగించే ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలని సూచించారు.సమీక్ష సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి,సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,%చీనా×% రీజినల్ అధికారి శివ శంకర్, %వీశీ=ుు% రీజినల్ అధికారి కృష్ణ ప్రసాద్,డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఎస్పీ,పలువురు పోలీస్ ఉన్నతాధికారులు,ఆర్ అండ్ బి ఈ ఎన్సి లు జయభారతి,మోహన్ నాయక్,ఎస్.ఈ ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# న్యూఇయర్ వేళ పోలీసుల కీలక సూచన



**హైదరాబాద్, డిసెంబరు 30** : నూతన సంవత్సర వేడుకలకు నగరం సిద్ధమవుతున్న నేపథ్యంలో.. వేడుకల అనంతరం ప్రజలు ఇంటికి చేరుకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సైబరాబాద్ పోలీసులు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా క్యాబ్, ఆటో, బైక్ సేవల విషయంలో ప్రయాణికులు సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గజరావ్ భూపాల్ విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల రాత్రి నగరంలో రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాబ్‌లు రాకపోవడం, ఆటో లేదా బైక్ డ్రైవర్లు చెప్పిన ప్రాంతానికి రావడానికి నిరాకరించడం, లేదా సాధారణం కంటే అధికంగా డబ్బు డిమాండ్ చేయడం వంటి ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని జాయింట్ సీపీ తెలిపారు. అటువంటి పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఆటో, క్యాబ్, బైక్ డ్రైవర్లు అధిక చార్జీలు అడిగినా, లేదా బుక్ చేసిన క్యాబ్ రావడంలో నిర్లక్ష్యం చూపినా వెంటనే 94906 17346 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అందిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని గజరావ్ భూపాల్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల అనంతరం రాత్రి వేళ ఒంటరిగా ప్రయాణించే వారు, మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్య ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని చెప్పారు. నగరమంతా ట్రాఫిక్ పోలీసులు, ప్యాట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సురక్షిత ప్రయాణానికి అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. జాయింట్ సీపీ మాట్లాడుతూ, నూతన సంవత్సరం ఆనందంగా జరుపుకోవాలని, కానీ భద్రత విషయంలో రాజీపడవద్దని సూచించారు. వేడుకల అనంతరం మద్యం సేవించి వాహనం నడపకుండా క్యాబ్ లేదా ఇతర రవాణా సేవలను వినియోగించాలని కోరారు. అదే సమయంలో, రవాణా సేవల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నిర్ణయంతో నూతన సంవత్సర రాత్రి ప్రయాణికులకు భరోసా కలిగిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమస్య ఎదురైనప్పుడు నేరుగా పోలీసులను సంప్రదించవచ్చన్న అవగాహన ప్రజల్లో పెరగడం వల్ల అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో ప్రజలు సురక్షితంగా ఇంటికి చేరేందుకు సైబరాబాద్ పోలీసులు తీసుకున్న ఈ చర్యలు అభినందనీయమని నగరవాసులు అంటున్నారు. సమస్య ఎదురైతే 94906 17346 నంబరుకు కాల్ చేయాలని మరోసారి పోలీసులు గుర్తు చేశారు.

## లిఫ్ట్ గుంతలో పడి మహిళ మృతి..

**రంగారెడ్డి:**లిఫ్ట్ గుంతలోపడి మహిళ మృతి చెందింది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీ సమీపంలోనీ మూన్ రాక్ అపార్ట్మెంట్లో తన కొడుకు ఇంటి కి శుభకార్యక్రమం కోసం లక్ష్మమ్మ (60 ) లింగయ్య (65) దంపతులు వచ్చారు. శుభకార్యం ముగించుకున్న తర్వాత లక్ష్మమ్మ లింగయ్య భార్యాభర్తలు ఇద్దరు కలిసి తిరిగి షామీర్పేట్ లో తన నివాసానికి వెళు న్న సమయంలో అపార్ట్మెంట్ లో ఉన్న లిఫ్ట వద్దకు వచ్చి లిఫ్ట్ డోర్ ఓపెన్ ఉందనుకొని లక్ష్మమ్మ అందులో కాలు పెట్టేసరికి ఒక్కసారిగా నాలుగవ అంతస్తు నుంచి లిఫ్టో కిందపడి మృతి చెందింది.అపార్ట్ మెంట్లో ఉన్న లిఫ్టను మెయింటెనెన్స్ కూడా లేకపోవడం తో ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఒక్కసారిగా భార్య లిఫ్ట్ లో పడి మృతి చెందగానే లింగయ్య బోరుమని ఏడ్చాడు. వెంటనే అపార్ట్మెంట్లో ఉన్న స్థానికులు చూసి ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. అప్పటికే లక్ష్మమ్మ మృతి చెందినట్టుగా వైద్యులు తెలిపారు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...

## తిరుమల శ్రీవారి సేవలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



**తిరుమల:**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమలలో వైకుంఠద్వార దర్శనాలు మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటల నుంచి ప్రారంభమయ్యాయి. రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ఉత్తర ద్వారం గుండా బయటకు వచ్చారు.అంతకుముందు ఆలయానికి వచ్చిన ఆయనకు టిటిడే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు.

# నాచారం లో దారుణం...

**నగల కోసం వృద్ధురాలి గొంతు నులిమి హత్య**

**మృతదేహాన్ని ఆంధ్ర గోదావరి నదిలో పడేసిన దుండగులు**

**ఈ నెల 18న నాచారం పోలీసు స్టేషన్ లో సూరెడ్డి సుజాత మిస్సింగ్ కేసు నమోదు కేసును చేధించిన పోలీసులు.. ముగ్గురి అరెస్ట్**

**మేడ్చల్:** బంగారు నగల కోసం వృద్ధురాలిని హత్య చేసిన కేసును నాచారం పోలీసులు ఛేదించారు. ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. నాచారం పోలీస్ స్టేషన్ లో సీఐ ధనుంజయ కేసు వివరాలు వెల్లడిం చారు. ఈ నెల 18న మల్లాపూర్ లోని బాబానగర్ కు చెందిన సూరెడ్డి సుజాత(65) కనిపించడం లేదని కుటుంబ సభ్యులు నాచారం పీఎస్లోలో ఫిర్యాదు చేశారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మద్దు అంజిబాబు(31) రెండు నెలల క్రితం సూరెడ్డి సుజాత ఇంట్లో అద్దెకు ఉంటూ ప్రైవేటుగా డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఒంటరిగా ఇంట్లో ఉంటున్న సుజాతను హత్యచేసి బంగారు నగలు చోరీ చేయాలని పథకం వేశాడు. ఈ నెల 18న వృద్ధురాలు సుజాత గొంతు నులిమి చంపాడు. అనంతరం తన బావమర్ది నక్కంటి యువరాజు(18), స్నేహితుడు నూకల దుర్గారావు(35) సాయంతో మృతదేహాన్ని కారు డిక్కీలో వేసుకుని ఆంధ్రప్రదేశ్ లోని కోనసీమ జిల్లాకు చేరుకుని కృష్ణ లంకలోని గోదావరి నదిలో పడేశారు.

# విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి ఎన్పీడీసీఎల్ కట్టుబడి ఉంది

**: సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మృతుడు బానోతు రాజు కుటుంబానికి 25 లక్షల చెక్కు అందజేత..**







**హనుమకొండ డిసెంబర్ 30 అక్షర సవాల్ :**మృతి చెందిన బానోతు రాజు అన్ మ్యాన్డ్ వర్కర్ కుటుంబానికి రూ. 25 లక్షల చెక్కు అందజేత విద్యుత్ ప్రమాదాల నివారణకు 'ఎల్సీ యాప్' వినియోగం. విద్యుత్ శాఖలో విధి నిర్వహణ అనేది అత్యంత ప్రమాదంతో కూడుకున్నదని, అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసే ఉద్యోగుల సంక్షేమం కోసం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఎల్లప్పుడూ ముందుంటుందని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు .మంగళవారం హన్మకొండ నక్కలగుట్ట లోని కార్పొరేట్ కార్యాలయంలో ఇటీవల విధి నిర్వహణలో మరణించిన జనగాం సర్కిల్, రఘునాథపల్లి సబ్ డివిజన్ , నర్మెట్ట సెక్షన్ లో పనిచేసిన బానోత్ రాజు అన్ మ్యాన్డ్ వర్కర్ భార్య బానోత్ నీల కు న్యూఇండియా ఎస్యూరెన్సు కంపెనీ తరపున రూపాయలు 20 లక్షలు , ఎన్పీడీసీఎల్ కంపెనీ నుండి రూపాయలు 5 లక్షల చెక్కును సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి అందచేశారు ఈ సందర్బంగా సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా నిలబడేందుకు కోటి రూపాయల ప్రమాద బీమా, అన్ మ్యాన్డ్ వర్కర్ లకు 20 లక్షల ప్రమాద బీమా కల్పించామని చెప్పారు . విద్యుత్ ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, క్షేత్రస్థాయిలో భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఎల్సీ యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని ఈ సందర్భంగా వివరించారు . %ూ% అసోసియేషన్ నాయకులు బానోత్ రాజు భార్య నీలకు ఉద్యోగం కల్పించామని సీఎండీ గారిని విన్నవించుకున్నారు . సీఎండీ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి.మోహన్ రావు, వి.తిరుపతి రెడ్డి, టి.మధుసూదన్, సి . ప్రభాకర్ , సి.ఈ లు కె.రాజు చౌహన్, జయవంత్ రావు చౌహన్ , జనగాం ఎస్ఈ చెరుకు సంపత్ రెడ్డి , డిఈ జనగాం లక్ష్మి నారాయణ రెడ్డి, ఏ.డీఈ రఘునాథపల్లి సుధాకర్ , %ూ% అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు నందా రాథోడ్, టిజిఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు హర్జి జాటోత్ , ప్రధాన కార్యదర్శి అజ్మీరా శ్రీరామ్ నాయక్ , జనగాం జిల్లా అధ్యక్షులు బి . బాలు నాయక్ , సెక్రటరీ బి . చంద్ర భాను నాయక్ , రాంధన్ నాయక్ , న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ హన్మకొండ సీనియర్ బిజినెస్ మేనేజర్ జ్యోతిర్మయి ,క్లెయిమ్ ఆఫీసర్ బాలాజీ ,తదితర నాయకులు పాల్గొన్నారు

# మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోకండి...

**CI గూడూరు సూర్య ప్రకాశ్**



**గూడూరు డిసెంబర్ 30 అక్షర సవాల్:**డిసెంబర్ 31 మరియు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గూడూర్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని %జ×% గూడూరు, జిడి. సూర్య ప్రకాశ్ గారు కోరారు. సందర్భంగా ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.డిసెంబర్ 31 మరియు జనవరి 1 తేదీల్లో డీజే కార్యక్రమాలకు అనుమతి లేదు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులవుతారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రోడ్లపై కేకలు వేయడం, రేసింగ్ చేయడం, ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడపడం పూర్తిగా నిషేధం.మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

రోడ్లపై క్రాకర్స్ కాల్చడం, కేకులు కట్ చేయడం, గుంపులు గుంపులుగా చేరడం నిషేధం.హెూటళ్లు, బార్లు, వైన్ షాపులు నిర్ణయించిన సమయానికి మించి తెరిచి ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం మత్తులో అసభ్య ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని, ముఖ్యంగా మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు, సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయానికి 100 / 112 నంబర్లకు కాల్ చేయాలని తెలిపారు.డిసెంబర్ 31 ప్రతి సంవత్సరం వస్తుంది%ొ% కానీ ప్రాణం ఒక్కటే అని గుర్తు చేస్తూ, ప్రజలు బాధ్యతాయుతంగా ప్రవర్తించి పోలీస్ శాఖకు సహకరించాలని %జ×% గూడూరు జిడి. సూర్య ప్రకాశ్ కోరారు.ఈ సందర్భంగా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి**

**వెంకట్నాయక్‌తండలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం**



**నెక్కొండ, డిసెంబర్ 30 అక్షర సవాల్:** నెక్కొండ మండలం వెంకట్నాయక్ తండ గ్రామపంచాయతీలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెక్కొండ మండల డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి మాట్లాడుతూ %–% ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను తెలుసుకుని ప్రశ్నించే ప్రజాస్వామిక చైతన్యం పెంచుకోవాలని సూచించారు.ఆయన మాట్లాడుతూ %–% డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు,ఆలోచన విధానాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని,రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు,విధులు,బాధ్యతలను మరువకుండా,ఆర్థిక,సామాజిక,రాజకీయ చైతన్యంతో సమాజాభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. అలాగే అంటరానితనం కుల వివక్షత నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని,పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని,ప్రజలకు సేవ చేయడంలో ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనం కలిగి ఉండాలన్నారు.అనంతరం సమావేశంలో పాల్గొన్న వారితో పౌర హక్కుల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమానత్వ భావనకు ప్రతీకగా సహపంక్తి భోజనాలు నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మాలు నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. శైలజ,ఐకేపీ ఏపీఎం రాపాక కిరణ్‌కుమార్,ఐసిడీఎస్ సూపర్వైజర్ జి. భాగ్యమ్మ,అంబేద్కర్ యువజన సంఘం,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మాంకాల యాదగిరి,జిపిఓ బి.శ్రీనివాస్,రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ కె. రాజేష్,ఆశా కార్యకర్త ధరావత్ జ్యోతి,అంగన్‌వాడీ కార్యకర్త రమ,సిసిఎస్ రవీందర్,విఓఏ మేడి స్వర్ణలత,పంచాయతీ సిబ్బంది గుగులోత్ రాకేష్,ధరావత్ దేవా,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ధనుర్మాసం చాలా విశిష్టమైనది!

**గోశాలలో సామూహిక పారాయణం మహాద్భుతం**

**తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ**






**వరంగల్ సిటీ, అక్షర సవాల్ :** వరంగల్ గిర్మాజిపేటలోని గోవిందాద్రి దేవాలయ ప్రాంగణంలోని గోశాలలో శ్రీ మహావిష్ణువు గోదాదేవిల వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన గోశాల పారాయణం గ్రూపు తొలి వార్షికోత్సవ వేడుకల పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ హాజరయ్యారు. గోవిందాద్రి గోశాల సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు తొలి వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం వందలాది మంది మహిళలు సామూహికంగా పారాయణం చేశారు. జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ ప్రారంభించి మాట్లాడుతూ ఈ వైకుంఠ ఏకాదశిని వైష్ణవ ఆలయాలలో ఘనంగా నిర్వర్తించుకుంటున్నారని ధనుర్మాసం చాలా విశిష్టమైన మాసమని మార్గశిర మాసం నుండి ప్రారంభమయ్యే ఈ ధనుర్మాసం పుష్య మాసంలో పూర్తవుతుందని పుష్య మాసంలో పౌర్ణానికి ముందు వచ్చే ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అంటారని అన్నారు. ఈ మాసం అంతా కూడా లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరస్వామిని, సీతా రామచంద్ర స్వామివార్లను విష్ణుమూర్తి అవతారంలో ఉన్నటువంటి దేవతలను పూజించటం మన సంస్కృతి అని వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.సుజాత, నిర్వాహకులు గర్నెపెల్లి సుధాకర్, దివ్వెల పూర్ణచందర్, ఆకుల రజనీ ప్రవీణ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మీసాల ప్రకాష్. జారతి రమేష్, ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, లక్ష్మణస్వామి, సభ్యులు బుచ్చన్న, ఏ.రవీందర్, వెంకన్న, ప్రవీణ్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న శోభాయాత్ర:**

అంతకుముందు ఉదయం గోవిందాద్రి గోశాల విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు ఆధ్వర్యంలో గిర్మాజిపేట లోని గోశాల నుంచి స్టేషన్ రోడ్డు, హెడ్ పోస్టాఫీస్, సికెఎం ఆసుపత్రి మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, పురుషులు సామూహికంగా గోవింద నామాలు పఠిస్తూ జెండాలు చేబూని శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం నగర వాసులను విశేషంగా ఆకట్టుకుంది.

# వరద బాధితులకు పరిహారం అందించాలి

**తహసిల్దార్ కు జాబితా**

**అందజేసిన కార్పొరేటర్ దిడ్డి**



**వరంగల్, డిసెంబర్ 30 అక్షర సవాల్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన34వ డివిజన్ శివనగర్ బాధితులందరికీ నష్ట పరిహారం అందించాలని కార్పొరేటర్ దిడ్డి కుమార స్వామి విజ్ఞప్తి చేస్తూ.. బాధితుల జాబితాను అందజేశారు. వరద బాధితుల జాబితాను రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం 34 డివిజన్ శివనగర్ కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు వరద బాధితులకు పరిహారం పాక్షికంగానే అందిందని పూర్తిస్థాయిలో అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మేము సేకరించిన వివరాల ప్రకారం మరో 100మంది లబ్ధిదారులకు పరిహారం అందాల్సి ఉందని ఆయన తెలిపారు దీనికి సంబంధించిన బాధితులు తనకు దరఖాస్తులు అందజేశారని కావున న్యాయమైన బాధితులకు వరద ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని ఆయన కోరారు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కొరకు కమిటీ వేశారని ఆ కమిటీకి డివిజన్ కార్పొరేటర్ ను చైర్మన్ గా నియమించారని అదే కమిటీ చే వరద బాధితుల నిజమైన లబ్ధిదారుల నివేదికను తయారు చేయించాలని అప్పుడే నిష్పక్షపాతికంగా సహాయం అందుతుందని ఆయన అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లో మంజూరి గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బి ఆర్ఎస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు దరఖాస్తులు అందజేశారని వాటిలో కొందరిని ఎంపిక చేయడం జరిగిందవి అవి అర్హులైన వారి వేనా, కాదా అని విచారణ జరిపించి నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూంలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శివనగర్ లో అండర్ డక్ట్ నిర్మాణం చేపడుతున్న తరుణంలో 9 మంది ఇల్లు కోల్పోయారని అందులో 4గురు ఎస్ సిలు, 3 గురు మైనార్టీలు,, ఇద్దర బిసిలు ఉండగా వీరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయి ఉన్నాయని. జిల్లా కలెక్టర్ దగ్గర అందుకు సంబంధించిన లిస్టు ఉన్నందున వారికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చి వెంటనే వారికి అందజేయాలని కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. తనకు అందిన వరద బాధితుల ఆర్థిక పరిహారం లిస్ట్ కిలా వరంగల్ మండల్ తాసిల్దార్ కు సమర్పిస్తున్నానని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గోగుల ఇందిర,బిల్ల రాజు, డి ప్రభాకర్, ఇట్టబోయిన గణేష్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**మాజీ సర్పంచుల విజ్ఞప్తి**






**నెక్కొండ, డిసెంబర్ 30 అక్షర సవాల్:** గత పంచాయతీ పాలనా కాలంలో గ్రామాల్లో అమలు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ సర్పంచులు కోరారు. నెక్కొండ మండల కేంద్రంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ గట్టిక అజయ్‌కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా గట్టిక అజయ్‌కుమార్ మాట్లాడుతూ %–% గ్రామాభివృద్ధి కోసం అప్పులు తెచ్చి నిబద్ధతతో పనిచేసిన సర్పంచులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వారి కష్టాలకు సరైన పరిహారం లభించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మాజీ సర్పంచులు మాట్లాడుతూ %–% 2019 నుంచి పల్లెప్రగతి కార్యక్రమాలు,అంతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీలు,వైకుంఠధామాలు,డంపింగ్ యార్డులు,రైతు వేదికలు,మన ఊరు%–%మన బడి,బతుకమ్మ ప్రాంగణాలు,పారిశుద్ధ్య వాహనాల కొనుగోలు వంటి అనేక పనులను అప్పులు తెచ్చి పూర్తిచేశామని,అయితే ఇప్పటికీ బిల్లులు విడుదల కాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సుమారు 12 లక్షల నుంచి 30 లక్షల రూపాయల వరకు,మొత్తం మండలవ్యాప్తంగా 4 కోట్ల రూపాయల వరకు పైగా పెండింగ్ బిల్లులు ఉన్నాయని వివరించారు. రాబోయే 15వ ఫైనాన్స్ నిధుల నుండి ఈ బిల్లులను తప్పనిసరిగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన పాలకవర్గం కూడా ఈ విషయంలో సహకరిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు నెక్కొండ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి,పెండింగ్ బిల్లుల విడుదలపై వినతిపత్రం సమర్పించారు. అవసరమైతే న్యాయపరమైన చర్యలకు కూడా సిద్ధంగా ఉంటామని మాజీ సర్పంచులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు కొమ్ము రమేశ్ యాదవ్,తాటిపల్లి శివకుమార్,కారింగుల సురేష్,మాజీ సర్పంచులు మాదాసు రవి,ఆలకుంట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంతలో తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించిన పోలీసులు





**నెక్కొండ, డిసెంబర్ 30 అక్షర సవాల్:** నెక్కొండ మండల కేంద్రంలోని అంగడి సంతలో చిన్నారి తప్పిపోయిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై ఎం.మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన రిజ్వాన్ చెల్లెలు తన కూతురిని తీసుకుని సంతకు వచ్చి,సామాను కొనుగోలు చేసే సమయంలో చిన్నారి ఆడుకుంటూ తప్పిపోయింది. కుటుంబ సభ్యులు ఆందోళనతో వెతికినా ఫలితం లేకపోవడంతో,ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులకు చిన్నారి కనిపించడంతో ఆయన వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై ఎం. మహేందర్ తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని చిన్నారిని తమ సంరక్షణలోకి తీసుకున్నారు. అనంతరం ఆమె తల్లిదండ్రుల ఆచూకీ నిర్ధారించి,ధృవీకరణ ప్రక్రియ అనంతరం చిన్నారిని సురక్షితంగా వారికి అప్పగించారు. సమయోచితంగా స్పందించిన పోలీసుల చర్యకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపగా,చిన్నారిని గుర్తించి సమాచారం అందించిన చెన్నకేశవులను ఎస్సై మహేందర్ ప్రత్యేకంగా అభినందించారు.

# నిధుల వరద.. తర్వాత ఎన్నికలు..

- మొదటి పేజీ తరువాయి

125 మున్సిపాలిటీలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాయి. గడువు ఏప్రిల్ వరకు ఉన్న ఖమ్మం, వరంగల్ వంటి కొన్ని చోట్ల మాత్రం ప్రస్తుతానికి మినహాయింపు ఉండవచ్చుఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. జనవరి రెండో వారం నాటికి తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేసేలా కార్యాచరణ రూపొందించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ కూడా వేగవంతం కానుంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవడంతో పాటు, రాబోయే సాధారణ ఎన్నికలకు ముందే పట్టణ ఓటర్ల మొగ్గు ఎటువైపు ఉందో తెలుసుకోవడానికి ఈ ఎన్నికలను అధికార పార్టీ ఒక 'సెమీఫైనల్'గా భావిస్తోంది.మరోవైపు.. ఎన్నికలకు ముందే ఓటర్లను ఆకట్టుకునేలా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధుల వర్షం కురిపిస్తోంది. పట్టణాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అక్టోబరులోనే రూ. 2,780 కోట్లు విడుదల చేసింది. జీహెచ్ఎంసీ మినహా మిగిలిన అన్ని పట్టణ సంస్థల్లో సుమారు 2,432 అభివృద్ధి పనులు ఈ నిధులతో జరగనున్నాయి. కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ. 30 కోట్ల చొప్పున అదనపు నిధులు కేటాయించి జనవరి చివరి నాటికి ఈ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ఇలా ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు ఎన్నికల వ్యూహాలతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పోరుకు సర్వం సిద్ధం చేస్తోంది.

# దానం ధైర్యం ఏమిటీ..?

- మొదటి పేజీ తరువాయి



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఐదుగురు ఎమ్మెల్యేల విషయంలో ఇచ్చిన రూలింగ్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారలేదని స్పీకర్ తేల్చిచెప్పినప్పటికీ, మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇందులో అందరి దృష్టి దానం నాగేందర్‌పైనే ఉంది. ఎందుకంటే ఆయన కేవలం పార్టీ కండువా కప్పుకోవడమే కాదు, ఏకంగా కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత వేటుకు తిరుగులేని సాక్ష్యం.బిఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేశారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా ఉండి, మరో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేయడం అనేది ఫిరాయింపుల నిరోధక చట్టం కింద నేరుగా అనర్హతకు దారితీస్తుంది. స్పీకర్ నుంచి నోటీసులు అందినప్పటికీ దానం ఇప్పటివరకు వివరణ ఇవ్వకపోవడం గమనార్హంఅయితే, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచాయి. "నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్-ఎంఐఎం కలిసి 300 డివిజన్లలో గెలుస్తాయి" అని ఆయన ప్రకటించడం ద్వారా తన రాజకీయ గమ్యంపై స్పష్టత ఇచ్చేశారు. అంటే స్పీకర్ తనపై నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడకుండా, తానే ఒక అడుగు ముందుకేయాలని దానం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.దానం నాగేందర్ ఇప్పుడు రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ అనర్హత వేటు వేస్తే, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అలా కాకుండా, ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే.. ప్రజల్లోకి నైతికతతో వెళ్ళినట్లు ఉంటుంది. ఉప ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసేందుకు అర్హత లభిస్తుంది. కోర్టు కేసులు, అనర్హత వేటు ముప్పు నుంచి శాశ్వతంగా బయటపడవచ్చు.దానం నాగేందర్ కేవలం ఖైరతాబాద్‌కే పరిమితం కాకుండా, గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా తన పట్టు నిలుపుకోవాలని చూస్తున్నారు. 300 డివిజన్లలో ప్రచారం చేస్తానని ప్రకటించడం ద్వారా, తాను కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదగాలని కోరుకుంటున్నట్లు అర్థమవుతోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం ద్వారా తన ప్రాధాన్యతను నిరూపించుకోవాలని ఆయన ప్లాన్. ఒకవేళ దానం నాగేందర్ రాజీనామా చేసి ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తే, అది తెలంగాణ రాజకీయాల్లో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకోవడానికి ఇది ఒక పరీక్ష.దానం నాగేందర్ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే అనర్హతకు సంబంధించిన అంశం కాదు. ఇది తెలంగాణలో రాబోయే రాజకీయ సమీకరణాలకు దిక్సూచి. స్పీకర్ నిర్ణయం కంటే ముందే ఆయన రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగితే, అది రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనమే అవుతుంది. దానం తీసుకునే ఈ బోల్డ్ స్టెప్ సక్సెస్ అయితే, మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కూడా అది ఒక మార్గదర్శకంగా మారే అవకాశం ఉంది.

# స్త్రీ నిధి పేరుతో యాప్

- మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా ఇంటి నుంచే మహిళలు లోన్ కోసం అప్లై చేసుకోవచ్చు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అసవరం లేదు. ఇప్పటికే రుణం తీసుకున్నవారే కాకుండా కొత్తగా లోన్ తీసుకోవాలనుకునేవారు ఈ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే మహిళలు తాము నెలనెలా చెల్లించే వాయిదాల సొమ్మును ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. కొంతమంది తమ సభ్యులకు తెలియకుండా నిధులను పక్కదారి పట్టిస్తున్నారు. ఇప్పుడు ప్రతీ మహిళ తాము చెల్లించిన డబ్బులు అకౌంట్లో పడ్డాయా లేదా అనేది చెక్ చేసుకోవచ్చు. ఒకవేళ డబ్బులు జమ కాకపోతే అధికారులను వెంటనే సంప్రదించవచ్చు. అలాగే గతంలో చెల్లించిన సొమ్మును బట్టి ఎంత రుణం వస్తుంది.. ?రుణం పొందిన తర్వాత స్టేటస్ ఏంటి..? ఎవరి దగ్గర పెండింగ్ ఉంది..? అనే అన్నీ వివరాలను స్త్రీ నిధి యాప్ ద్వారా తెలుసుకునే అవకాశముంది.

**డౌన్‌లోడ్ ఎలా చేసుకోవాలంటే..?**

–గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి మన స్త్రీనిధి అని సెర్చ్ చేయండి

–మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి

–ఫోన్ నెంబర్ టైప్ చేసి రిజిస్టర్ అవ్వండి

–మీ సంఘం వివరాలు, లోన్ల వివరాలు చెక్ చేసుకోండి

# బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ భేటీ..

- మొదటి పేజీ తరువాయి



పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని, ఈ ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టి కేవలం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను మాత్రమే నిర్మించిందని అధికార కాంగ్రెస్ పార్టీ ఆరోపణ. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో అటు కృష్ణా, ఇటు గోదావరి రెండు నదులపై చేపట్టిన ప్రాజెక్టులు, నీటి వాటాలు పరిష్కరించామని ఆ పార్టీ చెప్పుకొస్తోంది. ఇదే విషయంపై కొద్దిరోజులుగా సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం మధ్య మాటల యుద్ధం వ్యక్తిగత దూషణలకు దారి తీసింది. వీటన్నింటికీ అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ గట్టి పట్టుదలతో ఉంది. ఇందులో భాగంగానే కాసేపటి క్రితమే కేసీఆర్‌తో కేటీఆర్, హరీష్ రావు, ఇతర నాయకులు సమావేశమయ్యారు. ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది?.. ప్రభుత్వం చెప్పే ప్రతీ అంశంపై సమాధానంతో సిద్ధంగా ఉండాలని ఇప్పటికే పార్టీ నేతలకు కేసీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది.

# అదుపులోనే శాంతి భద్రతలు....

- మొదటి పేజీ తరువాయి

అభిలాష బిస్త్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా శిఖా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**మొదటి స్థానంలో తెలంగాణ..**

ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.

**సైబర్ నేరాలు తగ్గాయ్..**

దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33% క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు.

**రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్..**

తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 % పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 % పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురైయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13% తగ్గిందని, కిడ్నాప్‌లు 10% , వేధింపులు కేసులు 9% తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23% రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు తెలిపారు.

**సీఐడీ విచారణలో నయీమ్ కేసు..**

ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎయిర్ పోర్టుకు అంతా రెడీ...

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాలకు విమాన సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా దశాబ్దాల కాలంగా నిరీక్షిస్తున్న వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ పనుల్లో ఒక కీలకమైన ఘట్టం శనివారం ఆవిష్కృతమైంది. భూసేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన ప్రభుత్వం.. సేకరించిన భూమిని అధికారికంగా భారత విమానయాన సంస్థకు అప్పగించింది.వరంగల్ జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన ఈ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసింది. శనివారం భారత విమానయాన సంస్థ హైదరాబాద్ జనరల్ మేనేజర్ బి.వి. రావు నేతృత్వంలోని బృందం మామునూరు ప్రాంతాన్ని సందర్శించింది. గతంలో ఈ విమానాశ్రయం పరిధిలో ఉన్న 696.14 ఎకరాలకు తోడు.. తాజాగా సేకరించిన 253 ఎకరాల ప్రైవేటు భూమిని కలిపి మొత్తం సుమారు 950 ఎకరాల భూమిని విమానాశ్రయ అథారిటీకి అప్పగించారు. రైతుల నుంచి సేకరించిన భూములకు సంబంధించి ప్రభుత్వం ఎకరాకు సుమారు రూ. 1.20 కోట్ల చొప్పున మొత్తం రూ. 295 కోట్లను పరిహారంగా చెల్లించింది. ఆర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా రైతుల అభ్యంతరాలను పరిష్కరించి.. ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా భూములను స్వాధీనం చేసుకుంది.రెవెన్యూ, రహదారుల శాఖ అధికారులతో కలిసి విమానయాన సంస్థ బృందం భూమి సరిహద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. త్వరలోనే ఈ భూమి బదలాయింపు పత్రాలను ప్రభుత్వం అధికారికంగా



అందజేయనుంది. మామునూరు విమానాశ్రయాన్ని ఒక చిన్న విమానాశ్రయంగా కాకుండా.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య విమానాశ్రయాన్ని ఎంత వేగంగా నిర్మించారో.. అదే వేగంతో దీనిని పూర్తి చేయాలని సంకల్పించింది. కేరళలోని కొచ్చిన్ విమానాశ్రయం తరహాలో ఆధునిక వసతులు, పచ్చదనంతో దీనిని అలంకరించనున్నారు.ప్రస్తుతానికి ఉన్న చిన్న రన్‌వేను విస్తరించి.. ప్రారంభంలో 72 సీట్ల సామర్థ్యం ఉన్న చిన్న విమానాలను నడపనున్నారు. ప్రయాణికుల స్పందనను బట్టి పెద్ద విమానాలు దిగేలా రన్‌వేను మరింత అభివృద్ధి చేస్తారు.సాధారణంగా శంషాబాద్ విమానాశ్రయానికి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని ఒప్పందం ఉంది. కానీ.. ప్రభుత్వం ఈ నిబంధనల నుంచి మామునూరుకు మినహాయింపు తీసుకురావడంలో విజయం సాధించిందివరంగల్‌కు విమాన సౌకర్యం రావడం వల్ల ఉత్తర తెలంగాణ ఆర్థిక చిత్రం పూర్తిగా మారిపోనుంది. వరంగల్‌లో ఉన్న ఐటీ హబ్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ఇది కొత్త ఊపిరి పోయనుంది. పారిశ్రామికవేత్తలు, విదేశీ ప్రతినిధులు నేరుగా వరంగల్ చేరుకునే అవకాశం ఉండటంతో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడిని సందర్శించే పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. దీనివల్ల స్థానిక రవాణా, హోటల్ వ్యాపారాలు పుంజుకుంటాయి. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి లభిస్తుంది.నాలుగు దశాబ్దాల పాటు మూతపడి ఉన్న ఈ విమానాశ్రయాన్ని పునరుద్ధరించడానికి ఒక స్పష్టమైన కాలపరిమితిని ప్రభుత్వం నిర్ణయించుకుంది. 2026 జనవరి మాసంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంయుక్తంగా ఈ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించే అవకాశం ఉంది. 2027 చివరి నాటికి మొదటి విమానాన్ని గాల్లోకి ఎగురవేయడమే లక్ష్యంగా పనులు సాగుతున్నాయి. ఇప్పటికే దీనికి అవసరమైన అన్ని రకాల క్లియరెన్సులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇటీవల పర్యవేక్షించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తి కావడంతో మామునూరు విమానాశ్రయ నిర్మాణంలో ఒక అతిపెద్ద అడ్డంకి తొలగిపోయింది. ఇది ఓరుగల్లు ప్రాంత అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలవబోతోంది.

# అధికారులు స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి..

- మొదటి పేజీ తరువాయి

సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని చెప్పుకొచ్చారు. పరిపాలనను పట్టాలెక్కించాలనేదే తమ ఆలోచన అని తెలిపారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన సమస్య చెత్త నిర్వహణ అని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. జోన్‌ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్‌లదేనని స్పష్టం చేశారు. సిటీలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలని మార్గనిర్దేశం చేశారు. క్యూర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఈవీ వాహనాలను తీసుకురావాలని నిర్ణయించామని తెలిపారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నామని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. అలాగే, రోడ్లపై గుంతలు కనిపించొద్దని సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలని దిశానిర్దేశం చేశారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలని నిర్దేశించారు. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సూచించారు. క్యూర్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారని పేర్కొన్నారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా జోనల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వీలైనంత స్పీడ్‌గా రెస్పాన్స్ అవ్వాలని మార్గనిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే ఐదేళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు. అధికారులు అందరూ కలిసి పనిచేస్తేనే నగరం భవిష్యత్ బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఇక టోల్ ఫ్రీ ప్రయాణం..

- మొదటి పేజీ తరువాయి

రాయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిర్ణయించారు. దీనిపై చర్చించేందుకు మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది.ప్రతి ఏటా సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు.. భాగ్యనగరం నుండి ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే ప్రయాణికులకు టోల్ కష్టాలు తప్పవు. ముఖ్యంగా పంతంగి, కొర్లపహాడ్ చిల్లకల్లు వంటి టోల్ ప్లాజాల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతుంటాయి. ఫాస్టాగ్ సౌకర్యం ఉన్నప్పటికీ.. వాహనాల సంఖ్య లక్షల్లో ఉండటంతో ఒక్కో టోల్ ప్లాజా దాటడానికి గంటల సమయం పడుతోంది. పండుగకు వెళ్లే ఉత్సాహంలో ఉన్న సామాన్యులకు ఈ ట్రాఫిక్ జామ్‌లు నరకాన్ని చూపిస్తున్నాయి. చంటిపిల్లలు, వృద్ధులతో ప్రయాణించే వారు ఈ రద్దీలో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు ఏటా కనిపిస్తూనే ఉన్నాయి.ప్రస్తుతం ఈ జాతీయ రహదారిపై పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వివిధ చోట్ల ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, వంతెనలు, సర్వీసు రోడ్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నిర్మాణ పనుల కారణంగా రహదారిపై ఇప్పటికే అనేక చోట్ల మళ్లింపులు ఉన్నాయి. సాధారణ రోజుల్లోనే వాహనాలు నెమ్మదిగా సాగుతుండగా.. ఇక పండుగ రద్దీ తోడైతే ట్రాఫిక్ సమస్య మరింత జటిలమయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. టోల్ వసూళ్ల కోసం వాహనాలను ఆపితే.. ఆ రద్దీ వెనక్కి కిలోమీటర్ల మేర విస్తరించి హైవే అంతా స్తంభించిపోయే ప్రమాదం ఉంది.క్లిష్ట పరిస్థితిని గమనించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. ప్రజలకు ఊరటనిచ్చేలా టోల్ మినహాయింపు అంశాన్ని తెరపైకి తెచ్చారు. టోల్ గేట్ల నిర్వహణను తాత్కాలికంగా నిలిపివేస్తే వాహనాలు ఆగకుండా సాఫీగా సాగిపోతాయని తద్వారా ఇంధనం ఆదా అవ్వడమే కాకుండా ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు,



పోలీస్, ఆర్అండ్‌బీ అధికారులతో నిర్వహించే సమావేశంలో ఈ ప్రతిపాదనపై స్పష్టత రానుంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి సానుకూలంగా స్పందిస్తే.. ఈ ఏడాది సంక్రాంతి ప్రయాణం సామాన్యులకు ఎంతో హాయిగా మారనుంది



# నిద్రలేవగానే మానసిక గందరగోళం ఇలా ఎందుకు జరుగుతుంది?

పొద్దు పొద్దున్న బ్యాడ్ మూడ్‌తో నిద్రలేస్తున్నారా? ఏదో తెలియని నిరాశ, నిస్పృహ, మానసిక ఆందోళన, గందరగోళం వెంటాడుతున్నాయా?.. ఇలాంటి సమస్యకు కారణం మీరే కావచ్చునేమో ఒకసారి ఆలోచించండి. ఎందుకంటే.. ముందురోజు రాత్రి నిద్రకు ముందు మీరు తీసుకునే ఆహారం, పానీయాలు, అలాగే అతి ఆలోచనలు మరుసటిరోజు మిమ్మల్ని బ్యాడ్ మూడ్‌తో మేల్కొనేలా చేస్తాయంటున్నారు నిపుణులు. ఇటీవల అనేకమంది ఎదుర్కొంటున్న రొటీన్ ప్రాబ్లమ్ ఇది. నిద్ర మేల్కొన్నప్పటికీ ముఖంలో కోపం, ఆవేదన, స్ట్రెస్ వంటి ఏదో ఒక లక్షణం కనిపిస్తుంది. ఇలా అప్పుడప్పుడైతే పర్లేదు కానీ.. తరచూ అదే జరుగుతుంటే మాత్రం మీ ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాకుండా రోజువారి పనికి, వృత్తి జీవితానికి ఆటంకం కలుగుతుంది. రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు సరైన భోజనం తీసుకోకపోవడం మరుసటి రోజు ఉదయం మీరు బ్యాడ్‌గా నిద్రమేల్కొనేలా చేస్తుంది. కొందరికి రాత్రి భోజనం తర్వాత స్వీట్లు, చిప్స్, ఇతర చిరుతిళ్లు తినే అలవాటు ఉంటుంది. ఇలా తినడాన్ని ఇంట్లో వాళ్లు వ్యతిరేకిస్తారనే కారణంతో కొందరు ఎలాగైనా తినాలని సాకులు వెతుకుతుంటారు. తాము తిని చాలా రోజులైందని, కాబట్టి ఇప్పుడు తింటే ఏం కాదని చెప్తుంటారు. కొందరు అలా తినడంవల్ల తమ బాధలు పోతాయని, రిలాక్స్ అవుతామని అంటుంటారు. కానీ ఇది నిజం కాదు. రాత్రిళ్లు భోజనం తర్వాత అదనంగా ఆహారం, స్వీట్లు, చిప్స్, పిస్తా, పిజ్జా వంటివి తీసుకో కూడదని నిపుణులు చెప్తున్నారు. ఎందుకంటే ఇవి అధిక మోతాదులో కార్బోహైడ్రేట్లు కలిగిన ఇతర ఆహారాలు. పడుకునే ముందు తినడంవల్ల నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి. కానీ మరుసటిరోజు మీ మూడ్ పాడు చేస్తాయి. కోపంతో మేల్కొనేలా చేస్తాయి. న్యూట్రిషనల్ థెరపిస్ట్ జాకీ లించ్ ప్రకారం.. ఇలాంటి ఆహారాలు మీ రక్తంలో షుగర్ లెవల్స్‌ను హెచ్చుతగ్గులకు గురిచేస్తాయి. ఫైనల్‌గా నిద్రపోయే విధానాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే నిద్ర పోయేకంటే ముందు కనీసం 3 నుంచి 4 గంటల ముందు తింటే అంత ప్రభావం ఉండకపోవచ్చు. మీరు బ్యాడ్ మూడ్‌లో మేల్కొన్నప్పుడు, ఆ కోపాన్ని మీ కడుపుపై చూపొద్దు. అంటే బ్రేక్ ఫాస్ట్ తీసుకోకుండా ఉండకండి. మీరు ఏ విధమైన ఆహారం తీసుకున్నా సరే.. బ్రేక్ ఫాస్ట్ అనేది చాలా ముఖ్యం. మూడ్ బాగోలేదని దానిని స్కిప్ చేస్తుంటే గనుక మీరు నిరాశ, ఆందోళనలను ఆహ్వానించినట్టే లెక్క. లైట్ అండ్ హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ తక్షణమే మీ రోజువారి మానసిక స్థితిని ఆనందమయం చేస్తుంది. మీకు కోపంగా అనిపించినప్పుడు ఎందుకలా అనిపిస్తుందనేది నిర్ధారించుకోండి. కొంచెం అల్పాహారం తినండి, ఆ తర్వాత ఎలా అనిపిస్తుందో చూడండి. తినకుండా ఉండటం అనేది మరుసటిరోజు మీ మూడ్ పాడవడానికి కారణం అవుతుంది. ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ చేసేందుకు ట్రై చేసినవారు ఆరోజంతా చాలా మంచి అనుభూతి చెందుతారు. బోనస్ చిట్కా ఏటంటే.. మీరు తీసుకునే బ్రేక్ ఫాస్ట్‌లో తగిన ప్రోటీన్‌ను కలిగి ఉండటం. ఎందుకంటే ఇది బరువు తగ్గడానికి, ఎనర్జీ కోసం సహాయపడుతుంది. మీరెప్పుడైనా నిద్రలేని రాత్రులు గడిపారా? ఎలాగైనా నిద్రపోవాలని ప్రయత్నంలో భాగంగా కళ్లు మూసుకుంటారు. కానీ కునుకు రాదు. రకరకాల ఆలోచనలు వెంటాడుతుంటాయి. అయితే ఎందుకు అలా జరుగుతుందో మాత్రం చాలామంది పట్టించుకోరు. మీరు మరుసటి రోజు బ్యాడ్ మూడ్‌తో నిద్ర మేల్కొనడానికి ఇది కూడా ఒక కారణమే అంటున్నారు నిపుణులు. పడుకునే ముందు రొటీన్‌కు భిన్నమైన జీవనశైలి, ఎక్కువసేపు స్క్రీన్ చూడటం, ఫోన్‌లో నిమగ్నమైపోవడం, జంక్ లేదా ఆయిలీ ఫుడ్స్ తినడం వంటి కారణాలతో ఇటువంటి సమస్య తలెత్తుతుంది. కాబట్టి వాటిని నివారించాలి. నిద్రపోయే సమయాన్ని ఆందోళన కరంగా ఉండకుండా చూసుకోవాలి. ప్రశాంతమైన వాతావరణం క్రియేట్ చేసుకోవాలి అంటున్నారు నిపుణులు.

## 40 ఏళ్ల తర్వాత జుట్టు రాలుతుందా?




వయసు పెరిగేకొద్దీ పురుషులు, మహిళలకు జుట్టు రాలడం సర్వసాధారణం. ముఖ్యంగా 40 సంవత్సరాల తర్వాత మహిళలకు జుట్టు వేగంగా రాలడం పెరుగుతుంది. చాలా మంది ఈ సమస్యను నియంత్రించడం అసాధ్యంగా భావించి జుట్టు కోల్పోతుంటారు. మీ కుటుంబంలో ఎవరికైనా ఈ సమస్య ఎదురైందా? 40 సంవత్సరాల తర్వాత ఎందుకు. వయసు పెరిగేకొద్దీ పురుషులు, మహిళలకు జుట్టు రాలడం సర్వసాధారణం. ముఖ్యంగా 40 సంవత్సరాల తర్వాత మహిళలకు జుట్టు వేగంగా రాలడం పెరుగుతుంది. చాలా మంది ఈ సమస్యను నియంత్రించడం అసాధ్యంగా భావించి జుట్టు కోల్పోతుంటారు. మీ కుటుంబంలో ఎవరికైనా ఈ సమస్య ఎదురైందా? 40 సంవత్సరాల తర్వాత ఎందుకు జుట్టు రాలుతుంది? అనే విషయాల గురించి మీరెప్పుడైనా ఆలోచించారా? మాక్స్ హాస్పిటల్‌లోని డెర్మటాలజీ విభాగంకి చెందిన డాక్టర్ సౌమ్య సచ్‌దేవా దీని గురించి మాట్లాడుతూ.. 40 ఏళ్ల తర్వాత జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి. కొంతమంది మహిళలు ఈ వయసులో మెనోపాజ్‌కు గురవుతారు. ఇది కూడా ఒక కారణం. అంతేకాకుండా అనేక హార్మోన్ల లోపాలు కూడా దీనికి కారణం కావచ్చు. మహిళలకు ఐరన్, విటమిన్ డి, బయోటిన్ లోపం ఉన్నా జుట్టు రాలడం సంభవించవచ్చు. మహిళల్లో జుట్టు రాలడానికి మానసిక ఒత్తిడి కూడా ఒక ప్రధాన కారణమని డాక్టర్ సౌమ్య అంటున్నారు. ఇటీవలి సంవత్సరాలలో మానసిక ఒత్తిడి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ఇవి జుట్టును కూడా ప్రభావితం చేస్తాయి. జుట్టు పెరుగుదలను అడ్డుకుంటాయి. జుట్టు రాలడానికి కారణమవుతాయి. కొన్ని సందర్భాల్లో, ఆటో ఇమ్యూన్ వ్యాధులు కూడా జుట్టు రాలడానికి కారణమవుతాయి. ఈ వ్యాధులకు చికిత్స లేదు. కొంతమంది మహిళల్లో థైరాయిడ్ లేదా డయాబెటిస్ వల్ల కూడా జుట్టు రాలడం సంభవించవచ్చు. ఇలాంటి సందర్భాలలో థైరాయిడ్, డయాబెటిస్‌ను నియంత్రించడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నియంత్రించవచ్చు. మహిళకు ఆటో ఇమ్యూన్ వ్యాధి లేదా జన్యుపరమైన కారణాల వల్ల జుట్టు రాలడం జరిగితే దానిని పూర్తిగా నియంత్రించడం కష్టం. ఇతర సందర్భాల్లో కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. ప్రోటీన్, ఐరన్, విటమిన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి.జుట్టు పెరుగుదలకు పుట్టగొడుగులు వంటి విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినాలి.నీళ్లు పుష్కలంగా తాగాలి. మానసిక ఒత్తిడిని నివారించాలి. దానిని నివారించడానికి ప్రతిరోజూ యోగా సాధన చేయాలి.మీ తలకు క్రమం తప్పకుండా మసాజ్ చేసుకోవాలి.

## మెదడు చురుగ్గా పనిచేయాలంటే...



ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో చాలామంది పిల్లలు అర్ధరాత్రి వరకు మేల్కొని ఉండటం, ఉదయం ఆలస్యంగా నిద్ర లేవటం అలవాటు చేసుకుంటున్నారు. ఇలాంటి అస్తవ్యస్తమైన నిద్ర వేళల వల్ల పిల్లల శారీరక ఎదుగుదలపై ప్రభావం పడటమే కాకుండా, వారిలో చికాకు కూడా పెరుగుతుంది. అందుకే ప్రతిరోజూ పిల్లలు ఒకే నిర్ణీత సమయానికి నిద్రపోయేలా, మళ్ళీ ఉదయాన్నే ఒకే సమయానికి నిద్రలేచేలా క్రమశిక్షణ అలవాటు చేయాలి. క్రమం తప్పకుండా ఒకే వేళకు నిద్రపోవడం వల్ల శరీరంలోని జీవక్రియలు సక్రమంగా పనిచేస్తాయి. రాత్రిపూట తగినంత సమయం గాఢ నిద్రపోవడం వల్ల పిల్లల మెదడు ఎంతో చురుకుగా మారుతుంది. సరైన నిద్ర ఉన్నప్పుడే వారు పగటిపూట చదువుల్లో మరియు ఇతర ఆటపాటల్లో ఏకాగ్రతను ప్రదర్శించగలుగుతారు. నిద్రలో మెదడు కణాలు పునరుజ్జీవనం పొందుతాయి, ఇది వారి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి ఎంతగానో దోహదపడుతుంది. కాబట్టి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం నిద్ర విషయంలో అస్సలు రాజీ పడకూడదని నిపుణులు సూచిస్తున్నారు. నేటి కాలంలో పిల్లలు నిద్రపోవడానికి ముందు టీవీ చూడటం లేదా మొబైల్ ఫోన్‌లలో గేమ్స్ ఆడటం వ్యసనంగా మార్చుకుంటున్నారు. ఈ అలవాటు వారి కళ్ళపై ఒత్తిడి పెంచడమే కాకుండా, మెదడును ఉత్తేజితం చేసి నిద్ర రాకుండా చేస్తుంది. అందుకే పడుకునే కనీసం గంట ముందు నుంచి డిజిటల్ పరికరాలకు వారిని దూరంగా ఉంచాలి. వాటికి బదులుగా పిల్లలకు ఆసక్తి కలిగించే నీతి కథలు లేదా జందమామ కథలు చెప్పడం ద్వారా వారు మానసిక ప్రశాంతత పొంది త్వరగా నిద్రలోకి జారుకుంటారు. పిల్లలు హాయిగా నిద్రపోవాలంటే వారు పడుకునే గది వాతావరణం కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. నిద్రపుచ్చే సమయంలో గదిలో వెలుతురు తక్కువగా ఉంటూ, ప్రశాంతమైన వాతావరణం ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి. గదిలో ఎక్కువ శబ్దాలు లేకుండా నిశ్శబ్దంగా ఉంటే పిల్లలు ఎటువంటి ఆటంకం లేకుండా గాఢ నిద్రపోతారు. ఆహ్లాదకరమైన వాతావరణం మరియు తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉంటే పిల్లల నిద్ర అలవాట్లు మెరుగుపడి వారు ఆరోగ్యంగా పెరుగుతారు.

## హనీమూన్ పాత మోడల్.. ఇప్పుడు నడుస్తోంది 'మినిమూన్' ట్రెండ్!



పెళ్లి అనగానే మనకు గుర్తొచ్చేది బంధుమిత్రుల సందడి, భోజనాలు, ఫోటో షూట్‌లు. వీటన్నింటి తర్వాత కొత్త జంట ఎంతో ఆశగా ఎదురుచూసేది హనీమూన్ కోసం. ఒకప్పుడు హనీమూన్ అంటే కనీసం వారం పది రోజుల పాటు విదేశాలకో లేదా సుదూర ప్రాంతాలకో వెళ్లడం ఆచారంగా . పెళ్లి అనగానే మనకు గుర్తొచ్చేది బంధుమిత్రుల సందడి, భోజనాలు, ఫోటో షూట్‌లు. వీటన్నింటి తర్వాత కొత్త జంట ఎంతో ఆశగా ఎదురుచూసేది హనీమూన్ కోసం. ఒకప్పుడు హనీమూన్ అంటే కనీసం వారం పది రోజుల పాటు విదేశాలకో లేదా సుదూర ప్రాంతాలకో వెళ్లడం ఆచారంగా ఉండేది. కానీ ఇప్పుడు ట్రెండ్ మారుతోంది. నేటి తరం జంటలు సుదీర్ఘమైన హనీమూన్ కంటే 'మినిమూన్' వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. అసలు ఈ మినిమూన్ అంటే ఏంటి? దీనికి ఎందుకంత క్రేజ్ పెరుగుతోంది?

మినిమూన్ అంటే పెళ్లి అయిన వెంటనే కేవలం రెండు లేదా మూడు రోజుల పాటు దగ్గర్లోని ఏదైనా ప్రశాంతమైన ప్రదేశానికి వెళ్లడం. అంటే ఒక లాంగ్ వీకెండ్ ట్రిప్ లాంటిదన్నమాట. భారీ హనీమూన్ ప్లాన్‌ను భవిష్యత్తు కోసం వాయిదా వేసి, ప్రస్తుతానికి పెళ్లి అలసట నుంచి ఉపశమనం పొందేందుకు ఈ చిన్న ప్రయాణాలను ఎంచుకుంటున్నారు. ఇది కేవలం మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఒక పాపులర్ ట్రెండ్‌గా మారుతోంది. కొత్త జంటలు మినిమూన్ వైపు వెళ్లడానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి.మొదటిది సమయం, పెళ్లి పనుల కోసం ఇప్పటికే ఆఫీసుల నుంచి చాలా రోజులు సెలవులు తీసుకుంటారు. మళ్ళీ హనీమూన్ కోసం రెండు వారాల సెలవు దొరకడం కష్టమవుతోంది. అందుకే పెళ్లి తర్వాత దొరికిన రెండు రోజుల్లోనే ఒక చిన్న ట్రిప్ వేస్తున్నారు. రెండవది బడ్జెట్, పెళ్లి ఖర్చుల వల్ల ఆర్థికంగా కొంత భారం పడవచ్చు.అలాంటి సమయంలో ఖరీదైన అంతర్జాతీయ హనీమూన్ కంటే తక్కువ ఖర్చుతో అయ్యే మినిమూన్ బెస్ట్ ఆప్షన్ అని భావిస్తున్నారు. మూడవది రిలాక్సేషన్, పెళ్లి హడావుడిలో కొత్త జంట విపరీతంగా అలసిపోతారు. ఆ సమయంలో సుదూర ప్రయాణాలు చేయడం కంటే దగ్గర్లోని రిసార్ట్‌లో ప్రశాంతంగా గడపడం వారికి నచ్చుతోంది. మినిమూన్ వెళ్లేవారు హనీమూన్ క్యాన్సిల్ చేసుకుంటారని కాదు. పెళ్లి తర్వాత వెంటనే ఒక చిన్న ట్రిప్ వేసి, ఆ తర్వాత ఆరు నెలలకు లేదా ఏడాదికి ఒకసారి తీరిక చూసుకుని పెద్ద హనీమూన్‌కు వెళ్తున్నారు. దీనిని 'మెగా మూన్' అని పిలుస్తున్నారు. దీనివల్ల ఆర్థికంగా ప్లాన్ చేసుకోవడానికి, సెలవులు సర్దుబాటు చేసుకోవడానికి వీలుంటుంది. ముఖ్యంగా ఈ మినిమూన్ కోసం విలాసవంతమైన హోటళ్లు, స్టేకేషన్లు, ప్రైవేట్ విల్లాలను జంటలు ఇష్టపడుతున్నారు. మొత్తానికి హనీమూన్ అంటే కేవలం తిరగడం మాత్రమే కాదు, ఇద్దరి మధ్య బంధాన్ని బలోపేతం చేసుకోవడమే అసలు ఉద్దేశం. అది పది రోజుల ట్రిప్ అయినా లేదా రెండు రోజుల మినిమూన్ అయినా.. ఆ క్షణాలను ఎలా ఎంజాయ్ చేస్తున్నామన్నదే ముఖ్యం!



# అఖిల్ 'లెనిన్'పై కీలక అప్‌డేట్.. న్యూ ఇయర్ కానుకగా ఫస్ట్ సింగిల్?

అక్కినేని యంగ్ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'లెనిన్' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'వినరో భాగ్యం విష్ణుకథ' ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్లపై నాగవంశీ, అక్కినేని నాగార్జున సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌తోనే అఖిల్ ఈ సినిమాలో విభిన్నమైన మాస్ పాత్రలో కనిపించబోతున్నాడని క్లారిటీ ఇచ్చారు మేకర్స్. అయితే ఆ తర్వాత సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ రాకపోవడంతో షూటింగ్ స్టేటస్, రిలీజ్ టైమ్‌లైన్‌పై అభిమానుల్లో సందేహాలు నెలకొన్నాయి. సోషల్ మీడియాలోనూ ఏదొక అప్‌డేట్ ఇవ్వాలని అక్కినేని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో తాజాగా నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో కీలక అప్‌డేట్ ఇచ్చారు. అడగకుండానే మాట్లాడిన ఆయన, మరికొద్ది రోజుల్లోనే 'లెనిన్' ఫస్ట్ సింగిల్ విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం అని తెలిపారు. అంతేకాదు, సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వస్తోందని, వచ్చే ఏడాది మార్చిలో మూవీని విడుదల చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.నాగవంశీ వ్యాఖ్యలతో అక్కినేని అభిమానుల్లో జోష్ పెరిగిపోయింది. నిర్మాత మాటల్ని బట్టి చూస్తే అఖిల్ కెరీర్‌లో ఇదే ఫస్ట్ బ్లాక్‌బస్టర్ అవుతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. న్యూ ఇయర్ కానుకగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని అంచనాలు వినిపిస్తున్నాయి. మరి ఈ రెండు మూడు రోజుల్లో 'లెనిన్'కు సంబంధించిన అధికారిక ప్రకటన వస్తుందా? అఖిల్ నుంచి మాస్ సర్ప్రైజ్ ఎప్పుడు వస్తుందో చూడాలి. కాగా, అఖిల్ కెరియర్‌లో ఇప్పటి వరకు మంచి హిట్ ఒక్కటి లేదు. పెళ్లి తర్వాత అఖిల్ నుండి వస్తున్న తొలి చిత్రం ఇదే కాగా, ఈ మూవీతో మనోడు మంచి హిట్ దక్కించుకుంటాడా, అక్కినేని ఫ్యాన్స్‌కి న్యూ ఇయర్‌లో మంచి ట్రీట్ ఇస్తాడా అనేది చూడాలి.

# అద్భుతమైన కంటెంట్‌తో 'ఓ అందాల రాక్షసి' స్టోరీ




దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, షెరాజ్ మెహదీ అందరినీ ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా తెరకెక్కించిన ఈ మూవీ జనవరి 2న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. షెరాజ్ మెహదీ మాట్లాడుతూ .. "ఓ అందాల రాక్షసి' మూవీని జనవరి 2న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నాను. కొత్త ఏడాదిలో ఓ మంచి సినిమా వస్తుంది. ఈ మూవీలో కృతి వర్మ, విహాన్షి హెగ్డే, నేహా దేశ్ పాండే, అఖిల, గీతా రెడ్డి, స్నేహా, ప్రియా దేశ్ పాల్, సుమన్ గారు, తమ్మారెడ్డి భరద్వాజ్ ఇలా చాలా మంది అద్భుతమైన పాత్రల్ని పోషించారు. మంచి కంటెంట్‌తో రాబోతోన్న ఈ సినిమా ఆడియెన్స్‌కి ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టదు. సందేశాత్మక కథతో ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. ఇందులోని ట్విస్ట్‌లు అద్భుతంగా ఉంటాయి. అమ్మాయిలకు నచ్చే చిత్రం అవుతుంది' అని అన్నారు. కథ, మాటల రచయిత భాష్య శ్రీ మాట్లాడుతూ .. "ఓ అందాల రాక్షసి' సినిమాకు కథను, మాటల్ని రాశాను. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఓ మంచి ఫీల్‌తో బయటకు వస్తారు. నేటి తరం ఆడపిల్లలు ఎలా ఉండాలనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని చేశాం. మా హీరో షెరాజ్ అద్భుతంగా నటించారు. డైరెక్టర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా, హీరోగా ఇందులో మ్యాజిక్ చేశారు. కృతి వర్మ హిందీలో చాలా ఫేమస్. విహాన్షి చాలా అద్భుతంగా నటించారు. ఈ చిత్రం ప్రేక్షకులందరికీ నచ్చుతుంది. జనవరి 2న ఈ మూవీని అందరూ చూడండి' అని అన్నారు.



# యశ్ టాక్సిక్‌లో మరో హాట్ బ్యూటీ.. ఎలిజబెత్‌గా బాలీవుడ్ స్టార్ హీరోయిన్


'రాకింగ్ స్టార్' యశ్ నటిస్తున్న 'టాక్సిక్' సినిమాలో చాలా మంది ఆర్టిస్టులు నటిస్తున్నారు. సినిమా విడుదలకు ఇంకా చాలా రోజులు మిగిలి ఉంది. అయితే ప్రమోషన్లు మాత్రం విస్తృతంగా చేస్తున్నారు. ఈ సినిమాలోని నటీనటుల పాత్రలను ఒక్కొక్కటిగా పరిచయం చేస్తున్నారు. యష్ తో పాటు , ఈ సినిమాలో చాలా మంది ప్రముఖ ఆర్టిస్టులు నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కియారా అద్వానీ, హ్యూమా ఖురేషి తదితర స్టార్స్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్టులో భాగం కానున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి హుమా ఖురేషి పాత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. 'టాక్సిక్' సినిమాలో ఎలిజబెత్ పాత్రలో హుమా ఖురేషి నటిస్తోంది. పేరుకు తగ్గట్టుగానే ఈ పాత్ర చాలా రిచ్ గా ఉంది. గ్లామరస్ డ్రెస్ వేసుకుని రెట్రో లగ్జరీ కారు ముందు నిలబడి ఉన్న హుమా ఖురేషి లుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది చూసిన తర్వాత ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

'టాక్సిక్' సినిమాను కన్నడ, ఇంగ్లీషు భాషల్లో ఒకేసారి నిర్మిస్తున్నారు. దీనిని ఇతర భాషల్లోకి డబ్ చేస్తున్నారు. 'కె.వి.ఎన్. ప్రొడక్షన్స్' ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. యష్, నయనతార, కియారా అద్వానీ, అక్షయ్ ఒబెరాయ్, తారా సుతారియా, టోవినో థామస్, రుక్మిణి వసంత్ తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం నటి కియారా అద్వానీ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఈ సినిమాలో ఆమె నదియా పాత్రను పోషిస్తోంది. గీతు మోహన్‌దాస్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'కేజీఎఫ్: చాప్టర్ 2' తర్వాత యష్ అంగీకరించిన సినిమా ఇది కాబట్టి, 'టాక్సిక్' పై చాలా అంచనాలు ఉన్నాయి.




# మన శంకర వరప్రసాద్ గారు నుండి స్పెషల్ పోస్టర్..


సంక్రాంతి రేసులో మెగాస్టార్ చిరంజీవి స్పీడ్ మరింత పెంచారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్టైనర్ 'మన శంకరవరప్రసాద్ గారు' పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్లను దూకుడు పెంచింది. తాజాగా మూవీ రిలీజ్‌కి కేవలం 15 రోజుల సమయం మాత్రమే ఉందని తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్ విడుదల చేసింది. ఇందులో చిరు కొబ్బరి బోండం తాగుతూ స్టైలిష్ లుక్‌లో కనిపించారు. ఈ పోస్టర్ మెగా ఫ్యాన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. చిరు ఫ్యాన్స్ ఈ పోస్టర్‌ని సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే అమెరికాలో ఈ సినిమా బుకింగ్స్ అధికారికంగా ఓపెన్ చేసినట్లు మేకర్స్ ఇటీవల ప్రకటించారు. ఈ చిత్రానికి సంబంధించిన యూఎస్ ప్రీమియర్స్ జనవరి 11న అత్యంత గ్రాండ్‌గా నిర్వహించనున్నారు. సంక్రాంతి పండుగకు ముందే బాక్సాఫీస్ బజ్ స్టార్ట్ కావాలనే ఉద్దేశంతో మేకర్స్ ఈ ప్లాన్ చేశారు. పండగ మూడ్‌ను సెట్ చేసేలా ప్రీమియర్స్‌ను డిజైన్ చేయడంతో ఓవర్సీస్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సరిగామ సినిమాస్ ఈ చిత్రాన్ని విదేశాల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తోంది. . అనిల్ రావిపూడి మార్క్ కామెడీకి చిరంజీవి మాస్ ఇమేజ్, కామెడీ టైమింగ్ కలిస్తే వచ్చే ఎంటర్‌టైన్‌మెంట్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ భారీ అంచనాలు ఉన్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి నుంచి వస్తున్న పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ కావడంతో ఈ సినిమాపై బజ్ మామూలుగా లేదు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ఇప్పటికే మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఇప్పుడు ఓవర్సీస్ బుకింగ్స్ ఓపెన్ కావడంతో రికార్డుల వేట మొదలైనట్లే అని అభిమానులు భావిస్తున్నారు. జనవరి 11న ప్రీమియర్స్‌తోనే సినిమా రేంజ్ ఏంటో తెలిపోతుందని ట్రేడ్ విశ్లేషకులు అంటున్నారు.




# డీసెంట్ టాక్‌తో దూసుకెళ్తున్న 'ఛాంపియన్' 10 కోట్ల దిశగా స్పోర్ట్స్ డ్రామా

యంగ్ హీరో రోషన్ మేక హీరోగా నటించిన లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' బాక్సాఫీస్ వద్ద నిలకడగా పరుగులు పెడుతోంది. విడుదలైన మొదటి రోజు మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, ఆ తర్వాత వర్డ్ ఆఫ్ మౌత్‌తో కలెక్షన్లు మెరుగుపడ్డాయి. మూడు రోజుల్లోనూ డీసెంట్ వసూళ్లు సాధిస్తూ సినిమాపై మంచి బజ్ కొనసాగుతోంది. మూవీ టీం వెల్లడించిన వివరాల ప్రకారం, 'ఛాంపియన్' చిత్రం మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.8.89 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ సందర్భంగా "ఛాంపియన్ థియేటర్లలో అదే జోష్ కొనసాగిస్తోంది" అంటూ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ డే ప్రపంచవ్యాప్తంగా రూ.4.50 కోట్లు, రెండో రోజు రూ.2.40 కోట్లు రాబట్టిన సినిమా, మూడో రోజు కూడా అదే స్థాయిలో కలెక్షన్లు నమోదు చేసింది. వీకెండ్ ముగిసేలోగా లేదా సోమవారం నాటికి రూ.10 కోట్ల మార్క్ దాటే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ చిత్రంలో రోషన్ సరసన అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించగా, వీరిద్దరికీ ఇదే తొలి సినిమా కావడం విశేషం. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో, ఒకప్పటి హీరో నందమూరి కల్యాణ్ చక్రవర్తి 'రాజి రెడ్డి' పాత్రలో ఆకట్టుకున్నారు. అలాగే అర్చన, కోవై సరళ, వెన్నెల కిశోర్, నరేష్, ప్రకాష్ రాజ్, రచ్చ రవి, హైపర్ ఆది, సంతోష్ ప్రతాప్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించారు. జీ స్టూడియోస్ సమర్పణలో, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిం బ్యానర్లపై ఈ సినిమాను నిర్మించారు. నిర్మాతగా స్వప్న దత్ వ్యవహరించారు. సంగీతం మిక్కీ జే మేయర్ అందించగా, ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు మంచి స్పందన వస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు భయంతో బతుకుతున్న కాలం నేపథ్యంలో కథ నడుస్తుంది.

# నా కులం చూసి హీరోగా తీసేశారు : రవికృష్ణ



సీరియల్ నుంచి సినిమాల్లోకి వచ్చిన నటుడు రవికృష్ణ. మొగలిరేకులు సీరియల్‌తో బుల్లితెరకు పరిచమైన రవికి బిగ్‌బాస్ షోతో మరింత గుర్తింపు వచ్చింది. షో నుంచి బయటకు వచ్చిన తర్వాత సినిమా చాన్స్‌లు వచ్చాయి. విరూపాక్ష సినిమా రవి కెరీర్‌ని మలుపు తిప్పింది. ఆ తర్వాత రవి వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. ఇటీవల విడుదలైన దండోరాలో కీలక పాత్ర పోషించాడు. కులం నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రవి..తక్కువ కులానికి చెందిన యువకుడిగా నటించాడు. అగ్ర కులానికి చెందిన అమ్మాయితో ప్రేమలో పడి.. ఆమె కులం వాళ్ల చేతిలో హత్యకు గురవుతాడు. సినిమా ప్రేక్షకులు రవి నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఇలాంటి పాత్రల్లో నటించే అవకాశం కోసం చాలా కష్టపడాల్సి వచ్చిందంటున్నారు రవి. దండోరా సినిమాలో మాదిరే తాను కూడా కుల వివక్షకు గురయ్యాడట. తన కులం చూసి సినిమా చాన్స్‌లు ఇవ్వలేదట. తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో? రవి తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఇబ్బందుల గురించి వివరించాడు. 'మాది విజయవాడ. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుంచి వచ్చాను. నా కంటే ముందు మా ఫ్యామిలీ నుంచి ఒక్కరు కూడా ఇండస్ట్రీలోకి రాలేదు. నాకు సినిమాలంటే పిచ్చి. కానీ ఇండస్ట్రీ ఎక్కడ ఉంటుందో కూడా తెలియదు. ఇంటర్ పూర్తయ్యాక సినిమాల్లోకి వెళతా అంటే..ఇంట్లో తిట్టారు. దీంతో డిగ్రీ చేసి.. సినిమాల్లోకి వచ్చాడు. సినిమా ఇండస్ట్రీ హైదరాబాద్‌లో ఉంటుందని తెలియక..చెన్నై వెళ్లాను. అక్కడ ఓ సీరియల్‌కి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశా. కొన్నాళ్ల తర్వాత వాళ్లే ఓ తెలుగు సీరియల్ చేస్తే..అందులో నటించాడు. అది మూడు నెలలకే ఆగిపోయింది. ఆ తర్వాత తెలుగు ఇండస్ట్రీ హైదరాబాద్‌లో ఉంటుందని తెలుసుకొని.. ఇక్కడకు వచ్చాడు. మా మేనత్త వాళ్ల ఇంట్లో ఉంటూ.. అవకాశాల కోసం తిరిగాను.

## బిజినెస్

### జెప్టో రూ.11వేల కోట్ల ఐపీఓ.. సెబీకి పత్రాలు




క్విక్ కామర్స్ దిగ్గజం జెప్టో ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూకి సంబంధించిన ముసాయిదా పత్రాలను కాన్ఫిడెన్షియల్ విధానంలో మార్కెట్ల నియంత్రణ సంస్థకు సమర్పించింది. దీని ప్రకారం కంపెనీ సుమారు రూ. 11,000 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాదిలో కంపెనీ లిస్టయ్యే అవకాశం ఉంది. ఒకవేళ ఈ ఐపీవో సజావుగా సాగితే కార్యకలాపాలు ప్రారంభించిన అత్యంత తక్కువ వ్యవధిలోనే లిస్టయిన యువ అంకుర సంస్థగా జెప్టో నిలుస్తుంది. అలాగే పోటీ సంస్థలు జొమాటో, స్విగ్గీ సరసన కూడా చోటు దక్కించుకుంటుంది. 10 నిమిషాల్లో డెలివరీ సర్వీసుల పేరిట ప్రారంభమైన జెప్టో 7 బిలియన్ డాలర్ల వేల్యుయేషన్‌తో ఇప్పటివరకు ఇన్వెస్టర్ల నుంచి రూ. 16,000 కోట్లు సమీకరించింది. 2023 ఆగస్టులో 200 మిలియన్ డాలర్ల సమీకరణ ద్వారా యూనికార్న్ (బిలియన్ డాలర్ల కంపెనీ) హోదా దక్కించుకుంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ డ్రాప్‌అవుట్స్ అయిన ఆదిత్ పలిచా, కైవల్య వోహ్రా కలిసి దీన్ని నెలకొల్పారు. 2025 సెప్టెంబర్ నాటికి కంపెనీకి 900 డార్క్ స్టోర్స్ ఉన్నాయి.

# డిజిటలైజేషన్‌లో యూటర్న్!

## ఆన్‌లైన్‌లో కొత్త ఖాతాల విషయంలో బ్యాంకర్లు అప్రమత్తం

**న్యూఢిల్లీ :** కొత్త ఖాతాల విషయంలో బ్యాంకర్లు డిజిటలైజేషన్ కంటే సంప్రదాయ పద్ధతులకే మొగ్గు చూపుతున్నారు. ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ ఖాతాలను తెరువాలని కోరుకునే కస్టమర్ల కోసం బడా బ్యాంకు లు ఇప్పుడు భౌతిక పరిశీలనలకే ఆసక్తి కనబరుస్తున్నాయి మరి. మ్యూల్ అకౌంట్లు, మోసాల నేపథ్యంలో కస్టమర్ల ఇంటికే రిలేషన్‌షిప్ మేనేజర్లు వెళ్లి పనిని పూర్తిచేస్తున్నారు. లేకపోతే కస్టమర్లను సమీప బ్యాంక్ శాఖలకు రావాలని బ్యాంక్ వర్గాలు కోరుతున్నాయి.

**బడా బ్యాంకుల్లో..**

ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియాలు తమ ఎండ్-టు-ఎండ్ డిజిటల్ ఆన్‌బోర్డింగ్ వ్యవస్థల్ని పక్కనపెట్టినట్టు తెలుస్తున్నది. ఐసీఐసీఐ బ్యాంక్ తమ ఇన్‌స్టా-అకౌంట్ ఓపెనింగ్ సర్వీస్‌ను ఆపేసిందని సమాచారం. కేవలం సాలరీ ఖాతాలకే డిజిటల్ ప్రక్రియను వినియోగిస్తున్నట్టు చెప్తున్నారు. మిగతా ఖాతాలను ఆశించే కస్టమర్లు డాక్యుమెంట్స్ సమర్పణకు సమీప బ్యాంక్ శాఖకు వెళ్లాలని బ్యాంక్ అధికారులు సూచిస్తున్నారు. దరఖాస్తుల పరిశీలనకు కస్టమర్ల ఇండ్లకే బ్యాంక్ అధికారులూ వెళ్తున్నారని బ్యాంక్ వర్గాలు చెప్తున్నాయి. పైగా పెరుగుతున్న మోసాలకు నో యువర్ కస్టమర్ (కేవైసీ) నిబంధనలను పాటించకపోవడమేనంటూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బ్యాంకులపై జరిమానాలనూ వేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఫైన్ల నుంచీ తప్పించుకున్నట్టు అవుతుందని చాలా బ్యాంకులు భౌతిక పరిశీలనలకే జై కొడుతున్నాయి.

**మ్యూల్ ఖాతాల సెగ**

అమాయక ఖాతాదారులను ఏమార్చి నేరగాళ్లు.. తమ అక్రమ కార్యకలాపాల నుంచి ఆర్జించిన సొమ్మును పొందడానికి,



బదిలీ చేయడానికి వారి బ్యాంక్ ఖాతాలను వాడుకుంటూ ఉంటారు. మనకు తెలియకుండానే మోసపూరితంగా మన డాక్యుమెంట్లను వాడుకుని బ్యాంకుల్లో మన పేరిట ఖాతాలనూ తెరుస్తారు. వీటినే మ్యూల్ అకౌంట్స్ అంటారు. అయితే ఈ వ్యవహారాన్ని బ్యాంకులు గుర్తిస్తే సదరు ఖాతాలు మూతబడిపోతాయి. అంతేగాక దీంతో ప్రమేయంలేని అమాయకులు సమస్యల్లో పడుతారు. భవిష్యత్తులో వారికి బ్యాంకింగ్ లావాదేవీలు కష్టతరంగా మారుతాయి. ఇక ఇటీవలికాలంలో ఈ మ్యూల్ అకౌంట్స్ పెరిగిపోతున్నాయి. గత ఏడాది పెద్దపెద్ద బ్యాంకుల్లో మోసపూరిత నగదు లావాదేవీలు భారీగానే జరిగినట్టు గుర్తించారు. అందుకే ఆన్‌లైన్ అకౌంట్ ఆన్‌బోర్డింగ్ సర్వీసు నిబంధనల్ని కఠినతరం చేస్తున్నామని బ్యాంక్ సిబ్బంది అంటున్నారు. డిజిటల్ బ్యాంకింగ్ మార్గాల ద్వారా నకిలీ డాక్యుమెంట్లతో ఖాతాలు తెరుస్తున్న వైనాన్ని అడ్డుకునే దిశగా బ్యాంకులు వెళ్తున్నాయని, అందుకే కస్టమర్లను నేరుగా సంప్రదించాకే ఖాతాలను తెరుస్తున్నాయని ఓ ఫ్రాడ్ డిటెక్షన్ స్టార్టప్ వ్యవస్థాపకుడు తెలిపారు.

**బ్యాంకర్ల మాటేంటి?**

మ్యూల్ ఖాతాలను గుర్తించి సకాలంలో వాటిని మూసేయకపోతే ఆర్బీఐ జరిమానా వేస్తున్నదని బ్యాంకర్లు చెప్తున్నారు. అందుకే ఆన్‌లైన్‌లో ఖాతాల కోసం వచ్చిన దరఖాస్తులపట్ల అప్రమత్తంగా ఉంటున్నామని పేర్కొంటున్నారు. అయినప్పటికీ కొత్త ఖాతాలకు డిజిటలైజేషన్ ఎంతో ముఖ్యమని కూడా వివరిస్తున్నారు. కాబట్టి కస్టమర్లను నేరుగా కలిసేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రధాన బ్యాంక్‌లోని ఓ ఉన్నతోద్యోగి తెలిపారు. ఇక ఖాతాదారులకు ఈ మోసాల గురించి అవగాహన కల్పిస్తున్నాయి బ్యాంకులు. కార్డ్ నెంబర్లు, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీలు ఎవ్వరికీ చెప్పరాదని సూచిస్తున్నాయి.

**ఇదీ సంగతి..**

కేంద్రంలో మోదీ సర్కారు అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి బ్యాంకింగ్ వ్యవస్థలో ఆన్‌లైన్ ప్రాధాన్యత పెరిగిపోయింది. అన్నీ ఆన్‌లైన్‌లోనే అన్నట్టు తయారైంది. ఇక పాత పెద్ద నోట్ల రద్దుతో డిజిటల్ పేమెంట్స్ ఊపందుకున్నాయి. కానీ ఇదే సమయంలో బ్యాంక్ మోసాలు కూడా భారీగానే పెరుగడం గమనార్హం. అందరి చేతికి స్మార్ట్‌ఫోన్లు రావడంతో ఇంటర్నెట్ అంతటా విస్తరించింది. 4జీ, 5జీ సేవలు మొదలవడంతో ఇటీవలికాలంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వాడకం సైతం పుంజుకున్నది. ఈ నేపథ్యంలో సైబర్ మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు. దీంతో బ్యాంకులు అప్రమత్తమవుతున్నాయి. ఇందులో భాగంగానే పాత సంప్రదాయ పద్ధతులే సురక్షితం అన్న అభిప్రాయానికి వచ్చేస్తున్నారు. అందుకే తమ డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ప్రాసెస్‌లోకి ఫిజికల్ చెక్స్ (భౌతికంగా పరిశీలనలు)ను పరిచయం చేస్తున్నారు.

# కొత్త ఏడాదిలో.. ఫిన్‌టెక్ ఐపీవోల జోరు

వచ్చే ఏడాది కూడా పబ్లిక్ ఇష్యూల జోరు కొనసాగనుంది. కొత్త సంవత్సరంలో సుమారు పది దిగ్గజ ఫిన్‌టెక్ కంపెనీలు సైతం లిస్టింగ్‌పై కసరత్తు చేస్తున్నాయి. ఫోన్‌పే, రేజర్‌పే, పేయూ, అయ్ ఫైనాన్స్, ఇన్‌క్రెడ్ హెూల్డింగ్స్, ఇన్నోవిటీ, పేనియర్‌బై తదితర సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. వీటితో పాటు ఇన్సూరెన్స్ ప్లాట్‌ఫాంలు ఎకో, టర్టిల్‌మింట్, ట్రావెల్ బ్యాంకింగ్ సంస్థ నియోలాంటివి కూడా ఐపీవో సన్నాహాల్లో ఉన్నాయి. వీటిలో కొన్ని కంపెనీలు ఇప్పటికే ముసాయిదా ప్రాస్పెక్టస్‌లను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించగా, మరికొన్ని సంస్థలు బ్యాంకర్లను నియమించుకునే పనిలో ఉన్నాయి.

ఇంకొన్ని తమ లిస్టింగ్ ప్రణాళికలను ప్రకటించాయి. అయ్ ఫైనాన్స్, టర్టిల్‌మింట్ సంస్థలకు నియంత్రణ సంస్థ అనుమతి కూడా లభించింది. అయ్ ఫైనాన్స్ దాదాపు రూ. 1,450 కోట్లు సమీకరించనుంది. ఇందులో రూ. 885 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ విధానంలో మరిన్ని షేర్లను కంపెనీ విక్రయించనుంది. ఇక రుణాలు, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కార్యకలాపాలు సాగించే ఇన్‌క్రెడ్ హెూల్డింగ్స్ కూడా తమ ఐపీవో పత్రాలను సెబీకి సమర్పించింది. వీటి ప్రకారం కంపెనీ దాదాపు రూ. 3,000%-%4,000 కోట్లు సమీకరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫోన్‌పే కూడా ముసాయిదా పత్రాలను నియంత్రణ సంస్థకు సమర్పించినట్లు సెప్టెంబర్‌లో ప్రకటించింది. డీల్ వివరాలను వెల్లడించనప్పటికీ, దాదాపు రూ. 12,000 కోట్లు సమీకరించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ఉంటుందని సమాచారం. వచ్చే ఏడాది రాబోయే అతి పెద్ద ఐపీవోల్లో ఇది కూడా ఒకటి కానుంది. దీనితో టైగర్ గ్లోబల్, జనరల్ అట్లాంటిక్, రిబిట్ క్యాపిటల్, టీవీఎస్ క్యాపిటల్‌లాంటి ప్రారంభ దశ ఇన్వెస్టర్లు నిష్క్రమించేందుకు అవకాశం లభిస్తుంది. అటు ఇన్నోవిటి, పేయూ, పేనియర్‌బై, నియో సంస్థల మేనేజ్‌మెంట్లు కూడా తమ లిస్టింగ్ ప్రణాళికలను ధృవీకరించాయి. అయితే, ఇంకా ముసాయిదా పత్రాలను సమర్పించాల్సి ఉంది. ఎకో సంస్థ 2026%-%27లో లిస్టింగ్ ద్వారా 300%-%400 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 2,700 కోట్లు %-% రూ. 3,600 కోట్ల వరకు) సమీకరించే దిశగా బ్యాంకర్లతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

**స్టార్టప్‌లలో పెట్టుబడుల వెల్లువ ..**

గత రెండేళ్లుగా అంకుర సంస్థల్లోకి స్థిరంగా పెట్టుబడులు వస్తున్నాయ. అత్యధికంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న సంస్థల్లో ఈ%-%కామర్స్ తర్వాత ఫిన్‌టెక్ కంపెనీలు రెండో స్థానంలో ఉన్నాయ. పరిశ్రమ డేటా ప్రకారం 2025లో ఫిన్‌టెక్ కంపెనీలు 120 డీల్స్ ద్వారా 1.87 బిలియన్ డాలర్ల పైగా నిధులను సమీకరించాయి. 2024లో 140 డీల్స్ ద్వారా 1.61 బిలియన్ డాలర్లు సేకరించాయి.

వ్యాపారాన్ని విస్తరిస్తూ, నష్టాలను తగ్గించుకుంటూ ఉండటం ద్వారా పలు ఫిన్‌టెక్ కంపెనీలు క్రమంగా లాభాల బాట పడుతున్నాయి. దీర్ఘకాలిక వృద్ధి ప్రణాళికలు వేసుకుంటున్నాయి.




ఈ నేపథ్యంలో గ్రో, పైన్ ల్యాబ్స్, మొబిక్విక్‌లాంటి కంపెనీల పబ్లిక్ ఇష్యూలకు ఇన్వెస్టర్ల నుంచి సానుకూల స్పందన లభించింది. దీంతో మరిన్ని కంపెనీలు కూడా లిస్టింగ్ బాట పడుతున్నాయి. ఇక ఫిన్‌టెక్‌లే కాకుండా 2026లో వివిధ విభాగాలకు చెందిన అంకురాలు కూడా పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. ఫ్లిప్‌కార్ట్, ఓయో, రెంటోమోజో, బోట్, క్యూర్‌ఫుడ్స్, జెట్‌వెర్క్, షిప్‌రాకెట్, షాడోఫ్యాక్స్ మొదలైనవి ఈ లిస్టులో ఉన్నాయి.

# మ్యాక్స్‌వెల్ ఖాతాలో అరుదైన సిక్సర్ల రికార్డు

ఆసీస్ విధ్వంసకర వీరుడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో అరుదైన మైలురాయిని తాకాడు. 2025-26 ఎడిషన్‌లో భాగంగా ఇవాళ (డిసెంబర్ 28) సిడ్నీ థండర్‌తో జరిగిన మ్యాచ్‌లో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన అతను.. బీబీఎల్ కెరీర్‌లో 150 సిక్సర్ల మార్కును దాటాడు. ఈ మ్యాచ్‌లో 2 సిక్సర్లు బాదిన మ్యాక్సీ బీబీఎల్‌లో తన సిక్సర్ల సంఖ్యను 151కి పెంచుకున్నాడు. తద్వారా లీగ్ చరిత్రలో 150 సిక్సర్ల మార్కును తాకిన రెండో బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. మ్యాక్సీకి ముందు క్రిస్ లిన్ మాత్రమే 150 సిక్సర్ల మార్కును తాకాడు. లిన్ ఖాతాలో ప్రస్తుతం 220 సిక్సర్లు ఉన్నాయి. బీబీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల టాప్-5 జాబితాలో లిన్, మ్యాక్సీ తర్వాతి స్థానాల్లో బెన్ మెక్‌డెర్మాట్ (140), ఆరోన్ ఫించ్ (118), మార్కస్ స్టోయినిస్ (111) ఉన్నారు. మ్యాచ్ విషయానికొస్తే.. సిడ్నీ థండర్‌పై మ్యాక్స్‌వెల్ ప్రాతినిథ్యం వహిస్తున్న మెల్‌బోర్న్ స్టార్స్ జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన థండర్.. హారీస్ రౌఫ్ (4-0-29-3), టామ్ కర్రన్ (4-0-22-2), స్టోయినిస్ (3-0-25-2), మిచెల్ స్వెప్సన్ (4-0-18-2), పీటర్ సిడిల్ (4-0-22-1) దెబ్బకు 20 ఓవర్లు బ్యాటింగ్ చేసి 128 పరుగులకు ఆలౌటైంది. థండర్ ఇన్నింగ్స్‌లో షాదాబ్ ఖాన్ (25) టాప్ స్కోరర్ కాగా.. మాథ్యూ గిల్క్స్ (24), సామ్ బిల్లింగ్స్ (23) మాత్రమే 20కి పైగా స్కోర్లు చేశారు. మిగతా ఆటగాళ్లలో కొన్‌స్టాస్ 11, డేవిడ్ వార్నర్ 10, బాన్‌క్రాఫ్ట్ 10, డేనియల్ సామ్స్ 3, క్రిస్ గ్రీన్ 1, తన్వీర్ సంఘా 1, ర్యాన్ హ్యాడ్లీ 1 పరుగు చేశారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని మెల్‌బోర్న్ ఒకే వికెట్ కోల్పోయి 14 ఓవర్లలోనే ఛేదించింది. జో క్లార్క్ (37 బంతుల్లో 60బీ 8 ఫోర్లు, సిక్స్) మెరుపు అర్ధ సెంచరీతో మెల్‌బోర్న్‌ను గెలుపు వాకిటి వరకు తీసుకెళ్లాడు. అనంతరం సామ్ హార్పర్ (29 నాటౌట్), మ్యాక్స్‌వెల్ (39 నాటౌట్‌బీ 5 ఫోర్లు, 2 సిక్సర్లు) మిగతా కార్యక్రమాన్ని పూర్తి చేశారు.




# హాకీ ఇండియా లీగ్‌కు వేళాయే..

మహిళల హాకీ ఇండియా లీగ్ రెండో సీజన్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. మరికొన్ని నిమిషాల్లో రాంచీ వేదికగా ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. అయితే.. తొలి సీజన్ ఛాంపియన్ ఒడిశా వారియర్స్ ఈసారి బరిలోకి దిగడం లేదు. ఈ జట్టు స్థానంలో రాంచీ రాయల్స్ ఆడనుంది. దాంతో.. ఇప్పుడు కూడా నాలుగు జట్లు ట్రోఫీకోసం నువ్వానేనా అన్నట్టు తలపడనున్నాయి. రాంచీ రాయల్స్, ఎస్‌జీ పైపర్స్, జేఎస్‌డబ్ల్యూ సూర్మ హాకీ క్లబ్, శ్రచి బెంగాల్ టైగర్స్ జట్లు టైటిల్ వేటకు సిద్ధంగా ఉన్నాయి. రాంచీ వేదికగా మహిళల హాకీ ఇండియా లీగ్ రెండో సీజన్ రోజు (డిసెంబర్ 28) రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఆరంభ పోరులో రాంచీ రాయల్స్, ఎస్‌జీ పైపర్స్ జట్లు తలపడనున్నాయి. నాలుగు జట్లు ఒక్కోటి మరో జట్టుతో రెండేసి మ్యాచ్‌లు ఆడుతాయి. అనంతరం టాప్ -2 జట్ల మధ్య టైటిల్ పోరు జరుగుతుంది. జనవరి 10న జరిగే ఫైనల్‌తో ఈ టోర్నీ ముగుస్తుంది.



## స్పోర్ట్స్

### గౌతమ్ గంభీర్‌పై వేటు..
### తుది నిర్ణయం ప్రకటించిన బీసీసీఐ



టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ప్రయాణం మిశ్రమ ఫలితాలతో కూడుకొని ఉంది. అతని మార్గదర్శకత్వంలో భారత జట్టు పరిమిత ఓవర్ల ఫార్మాట్లలో అదరగొడుతున్నా.. టెస్ట్‌ల్లో మాత్రం తేలిపోతుంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో క్లీన్ స్వీప్‌తో (0-3)మొదలైన గంభీర్ టెస్ట్ ప్రస్తానం (టీమిండియా హెడ్ కోచ్‌గా).. తాజాగా స్వదేశంలోనే సౌతాఫ్రికా చేతిలో క్లీన్ స్వీప్ (0-2) వరకు సాగింది. ఈ మధ్యలో గంభీర్ మార్గదర్శకత్వంలో భారత జట్టు ఒక్క విండీస్‌పై మాత్రమే సానుకూల ఫలితం (2-0) సాధించింది. దీనికి ముందు ఆసీస్ పర్యటనలో 1-3తో సిరీస్ కోల్పోయి, ఇంగ్లండ్ పర్యటనలో డ్రాతో (2-2) గట్టెక్కింది. టెస్ట్‌ల్లో పేలవ ట్రాక్ రికార్డు కలిగి ఉండటంతో పాటు అనునిత్యం వివాదాలతో సావాసం చేసే గంభీర్‌ను టెస్ట్ జట్టు హెడ్ కోచ్ విధుల నుంచి తప్పించాలని సర్వత్రా డిమాండ్లు వినిపిస్తున్నాయి. త్వరలో గంభీర్‌పై వేటు ఖాయమని గత కొన్ని రోజులుగా సోషల్‌మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది.

గంభీర్ స్థానంలో భారత టెస్ట్ జట్టు హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్ ఎంపిక ఖరారైందని పలు జాతీయ మీడియా సంస్థలు కూడా కథనాలు ప్రసారం చేశాయి. ఇదే అంశంపై తాజాగా బీసీసీఐ స్పందించింది. కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. గంభీర్‌పై వేటు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. టెస్ట్ జట్టు విధుల నుంచి గంభీర్‌ను తప్పించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై వస్తున్న పుకార్లను కొట్టిపారేశారు. గంభీర్ టెస్ట్ జట్టు కోచ్‌గా కొనసాగడానికి మద్దతు ప్రకటించారు. సైకియా చేసిన ఈ ప్రకటనతో గంభీర్ టెస్ట్ హెడ్‌కోచ్‌మెన్‌షిప్‌పై ఊహాగానాలు తొలగిపోయాయి.

ముందుంది ముసళ్ల పండగ

ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో (2005-27) గంభీర్ మార్గదర్శకత్వంలో భారత టెస్ట్ జట్టు పరిస్థితి దయనీయంగా ఉంది. గంభీర్ రాకకు ముందు వరుసగా రెండు డబ్ల్యూటీసీ సైకిల్స్‌లో ఫైనల్స్‌కు చేరిన టీమిండియా.. గత ఎడిషన్‌లో ఫైనల్స్‌కు చేరుకుండానే ఇంటిదారి పట్టింది. తాజా సైకిల్‌లో కూడా పరిస్థితి అలాగే కొనసాగుతుంది. ఈ సైకిల్‌లో భారత్ ఇప్పటివరకు ఆడిన 9 టెస్ట్ మ్యాచ్‌ల్లో కేవలం 4 విజయాలు మాత్రమే సాధించి, పాయింట్ల పట్టికలో 6వ స్థానంలో ఉంది. ఈ సైకిల్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరాలంటే ఇంకా ఆడాల్సిన 9 టెస్టుల్లో కనీసం 6 విజయాలు సాధించాలి. అయితే ఇలా జరగడం అంత ఈజీగా కనిపించడం లేదు. భారత్ తదుపరి ఐదు ఆస్ట్రేలియాతో, రెండు న్యూజిలాండ్‌తో ఆడాల్సిన ఉంది.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI** :TEL TEL / 2023/ 84132